

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 9 | మే | 2025 | పేజీలు : 19




# పేలిన మందుపాతర
# ముగ్గురు పోలీసుల దుర్మరణం



ములుగు, సూర్యప్రతినిధి మే 8 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా వాజేడు అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగిన బాంబు బ్లాస్టింగ్ లో ముగ్గురు పోలీసులు మృతిచెందగా గ్రేహౌండ్స్ ఆర్ఎస్ఐ రణధీర్ కు తీవ్ర గాయాలు అయినట్టు సమాచారం. మందు పాతర పేలడంతో కానిస్టేబులు పవన్ కళ్యాణ్, సందీప్ లతోపాటు మరో కానిస్టేబుల్ శ్రీధర్ ఉన్నారు. కేంద్ర, చత్తీస్గడ్ రాష్ట్ర భద్రతా బలగాలు కర్రెగుట్టల ప్రాంతంలో చేపట్టిన కగార్ ఆపరేషన్ లో పోలీసులు మిగతా 2లో..

- ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుడు ఘటన
- మావోయిస్టుల కోసం కూంబింగ్ చేస్తుండగా దుర్ఘటన
- కర్రెగుట్టల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో అడవుల్లో గాలింపు
- గ్రేహౌండ్స్ ఆర్ఎస్ఐ రణధీర్ కు తీవ్ర గాయాలు
- బ్లాస్టింగ్ అనంతరం పోలీసులపైకి మావోల కాల్పులు..!
- అడవులను జల్లెడ పడుతున్న పోలీసులు

## నివాళ్లు అర్పించిన మంత్రి సీతక్క, డిజిపి, గ్రేహౌండ్ ఐజి, ఎమ్మెల్యేలు





సూర్య బ్యూరో ఉమ్మ డి వరంగల్, మే 08, మేజర్ న్యూస్: తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయి స్టులు అమర్చిన ల్యాండ్ మైన్స్ పేలి మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్స్ శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ పార్థివ దేహాలపై మంత్రి సీతక్క మిగతా 2లో..

## శ్రీ భద్రకాళి అమ్మ వారికి వసంతోత్సవం



2 లో

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా

## పటిష్ట భద్రత

అధికారులు సమన్వయంతో సరస్వతీ పుష్కరాల భద్రతా ఏర్పాట్లు చేయాలి

మల్టీ జోన్ ఐజి,చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ పరిసరాల పరిశీలన

స్వామివారికి ప్రత్యేక పూజలు

2 లో




సూర్య విలేకరులు కావలెను

వరంగల్, హనుమకొండ అర్బన్ పరిధిలో న్యూస్ కంట్రీ బ్యూటర్లుగా పని చేయుటకు అసక్తి కల వారిని ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.

వరంగల్ అర్బన్ పరిధిలో...
కార్పొరేషన్, ఎనుమాముల మార్కెట్, న్యూ శాయంపేట, వరంగల్ టౌన్, వరంగల్ క్రైమ్, ఖిలావరంగల్, కరీమాబాద్, పోచమ్మమైదాన్

హనుమకొండ అర్బన్ పరిధిలో...
మడికొండ, కె.యు., భీమారం, నయీంనగర్, బాలసముద్రం, సుబేదారి, వేలేరు, హనుమకొండ టౌన్.

ఉమ్మడి జిల్లాలో అడ్వర్టైజ్మెంట్ విభాగంలో పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను

బి.పురుషోత్తం సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్
9885221755



## శ్రీ భద్రకాళి అమ్మ వారికి వసంతోత్సవం



హనుమకొండ , మే 08, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి అమ్మ వారికి గురువారం వసంతోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ భద్రకాళి దేవస్థానం లో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మ వారికి ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసి చతుస్థానార్చన జరిపిన అనంతరం అమ్మ వారికి వసంతోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.

## నివాళ్లు అర్పించిన మంత్రి సీతక్క, డిజిపి, గ్రేహౌండ్ ఐజి, ఎమ్మెల్యేలు

మొదటి పేజీ తరువాయి..

డిజిపి జితేందర్, గ్రేహౌండ్ ఐజి స్టిఫెన్ రవీంద్ర, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి , కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణిలు పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళు లు అర్పించారు.

# పేలిన మందుపాతర

# ముగ్గురు పోలీసుల దుర్మరణం

మొదటి పేజీ తరువాయి..

మావోలు ఎదురెదురుగా తారస పడడంతో వారి మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. తెలంగాణ- బీజాపూర్ సరిహద్దుల్లో జరిగిన ఎన్కౌంటర్ జరగడంతో చత్తీస్గడ్ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో ఉదయం నుండి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత 17 రోజులుగా భద్రతా బలగాలు కొనసాగిస్తున్న కగార్ ఆపరేషన్ తో మావోయిస్టులకు, ఇటు భద్రతా బలగాలకు చాలా నష్టం వాటిల్లింది.




## పదిమంది కీలక నేతలు హతం..?

కర్రెగుట్టల ప్రాంతంలోని చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతం బీజాపూర్ జిల్లా ఉసూరు బ్లాక్ లంకపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రత బలగాలకు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు (సిసిఎం) చంద్రన్న, ఎస్ డబ్ల్యూ జెడ్ సిఎం బండి ప్రకాష్ తోపాటు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ సైతం మృతి చెందినట్లుగా జిల్లాలో ప్రచారం జరుగుతుంది. వీరితో పాటు మరో ఏడుగురు మావోయిస్టులు పోలీసులకు మధ్య జరిగిన ఎదుర్కాల్పుల్లో మృత్యువాత పడ్డట్టు ప్రచారం. అయితే పూర్తి వివరాలను అధికారికంగా అధికారులు వెల్లడించాల్సి ఉంది.

## చంద్రన్న మావోయిస్టుల్లో కీలక నేత

కేంద్ర కమిటీ మెంబర్ చంద్రన్న మావోయిస్టుల్లో కీలక నేతగా ఉన్నారు. తెలంగాణకు సంబంధించి నాయకత్వంలో చంద్రన్న నాయకత్వంలో రాష్ట్ర



కార్యదర్శి దామోదర్ కీలక భూమిక పోషిస్తున్నారు. కర్రెగుటల్లో ఉన్న గుహలు చంద్రన్న ఆధ్వర్యంలోనే ఆపరేషన్ అంతా సాగుతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే చంద్రన్న కూడా గురువారం జరిగిన ఎన్కౌంటర్లో మృత్యువాత చెందినట్లుగా సమాచారం.

## మృతిచెందిన పోలీసులను వరంగల్ కు తరలింపు


తెలంగాణ - ఛత్తీస్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలం లంకపెల్లి అడవుల్లో మందుపాతర పేలి ముగ్గురు, కానిస్టేబుళ్ల సందీప్, పవన్ కల్యాణ్ మృతదేహాలు అంబులెన్స్ ద్వారా పోలీస్ శాఖ అధికారులు వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించారు. మృతి చెందిన పోలీసులకు డిజిపి జితేందర్, గ్రేహౌండ్స్ డిజి స్టీఫెన్ రవీంద్రలు నివాళులు అర్పించారు. పోస్ట్ మార్టం ప్రక్రియ పూర్తి అయిన తరువాత మృత దేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల మృత దేహాలు వరంగల్ ఎంజీఎం కు తరలించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు అప్రమత్తం అయ్యారు.



# భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్ట భద్రత

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 08 మేజర్ న్యూస్:కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26 వరకు 12 రోజుల పాటు జరిగే కాళేశ్వరం సరస్వతీపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ ఎస్ ,చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు,పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను ఐజి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ నుంచి





భక్తులు హాజరువుతారని, భక్తులకు ఇబ్బందుకు కలగకుండా పకడ్బంది చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.అంతకు ముందు కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఐజి, దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవ్ పూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్సై,తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాలనీలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్

గీసుకొండ మే 08 మేజర్ న్యూస్ (సూర్య): తాగు నీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,సరిపడా నీటిని సరఫరా చేయాలని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ తెలిపారు. గురువారం వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ లో శానిటేషన్,వాటర్ సప్లయ్ సమస్యలపై కీర్తినగర్ లో స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించి మున్సిపల్ వాటర్ మెన్ కు మున్సిపల్ శానిటరీ జవాన్ కు పలు సూచనలు చేశారు.కీర్తినగర్ కాలనీలో నీటి సమస్య రాకుండా కూడా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి కమిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కీర్తినగర్ లో వాటర్ సప్లయ్ పాత టైమింగ్ పాటిస్తూ ఒక రోజు పూర్తిగా కీర్తి నగర్ కి నీటిని విడుదల చేసిన తర్వాత మిగతా ప్రాంతాలకు విడుదల చేయాలని సూచించారు. మున్సిపల్ డిఈతో ఫోన్ లో మాట్లాడి కీర్తి నగర్ లో ఉన్నది 10లక్షల 50వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్ అని అందులో డివిజన్ పరిధిలోని ప్రతి వాటర్ కనెక్షన్ కి వాటర్ అందే విధంగా ఒక షెడ్యూల్ తయారు చేసి అందరికీ సమంగా అందేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.యస్ పార్టీ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శిమెండు.కమలాకర్,ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు,మండల మహిళా అధ్యక్షురాలు కొండ.రాధ,బీ.ఆర్.యస్ నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రవణ్,వాటర్ లైన్ మెన్ లు నవీన,బొంధ్యాలు ,మున్సిపల్ జవాన్ రమేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫ్రీజర్ ఏర్పాటు



వెంకటాపురం నూగూరు, మే 7 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండలం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శవపేటిక ఫ్రిజ్ ను ఏర్పాటు చేశారు. వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద షెడ్డు నిర్మించి అందుబాటులోకి తెచ్చారు. సుమారు రూ.75 వేల విలువైన ఆధునిక ఫ్రీజర్, సుమారు రూ. 35 వేల ఫ్రీజర్ ను భద్ర పరిచే షెడ్డును పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. మున్నూరు కాపు సంఘం వెంకటాపురం మండల శాఖ కమిటి ఆధ్వర్యంలో విరాలాలు సేకరించి కొనుగోలు చేశారు. వెంకటా పురం, వాజేడు మండలాలకు చెందిన వారు ఎవరైనా వాడుకోని కార్యక్రమాలు అయిపోయిన వెంటనే తిరిగి జాగ్రత్తగా తీసుకు వచ్చి షెడ్ లో ఉంచాలని సంఘం నాయకులు కోరారు. ఫ్రీజర్ లేక పోవడంతో పార్థివ దేహాలను దూరపు బంధువులు వచ్చే వరకు భద్రపరిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్నూరు కాపు సంక్షేమ సంఘం పెద్దలు, సుమారు లక్ష పదివేల రూపాయలు విలువైన శవపేటికను ఫ్రిజ్ ను షెడ్ నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారు. అవసరమైన వారు వెంకటాపురం మేజర్ పంచాయతీ సిబ్బంది తాటి శ్రీను సెల్ నెంబర్ 94 91357661, దేవరకొండ లక్ష్మణ్ సెల్ నెంబర్. 7036393517 లలో సంప్రదించాలన్నారు.

### ఉచిత శిక్షణ క్యాంపులకు

# క్రీడ సామాగ్రి పంపిణీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధిమే 08 మేజర్ న్యూస్:జిల్లాలో వేసవి ఉచిత శిక్షణ శిబిరాల కోచ్ లకు గురువారం అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ అశోక్ కుమార్ చేతుల మీదుగా క్రీడా సామాగ్రిని అందజేశారు. జిల్లా లోని వివిధ మండలాల్లోవైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్,స్పోరట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ అనుమతితో జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో వేసవి ఉచిత శిక్షణ శిబిరాలు జిల్లా లోని వివిధ మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించిన క్రీడా సామాగ్రి జిల్లా కి రావడం జరిగిందనిడి వై ఎస్ ఓ చిర్ర రఘు ఈ సందర్భంగా తెలిపారు. అన్ని మండలాల కోచ్ లకు అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ , అశోక్ కుమార్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని రఘు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది శివసాగర్, వేసవి శిక్షణ శిబిరాల కోచ్ లు పాల్గొన్నారు.





### భూ సమస్యల సత్వర పరిష్కారానికై

# భూభారతి రెవెన్యూ సదస్సులు

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నడి కూడ మే 8 మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. భూ భారతీ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం నడికూడ మండల కేంద్రంలో, నడి కూడ మండలం చర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సదస్సులలో పరకాల ఆర్డీఓ నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్ , గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో విమల, మండల వెరిఫికేషన్ అధికారి హారిక, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికే భూభారతి

## స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘనపూర్, మే08,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నూతన ఆర్ఓఆర్ చట్టం -2025 అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలం ఎంపికైనా విషయం అందరికి విధితమే. అందులో భాగంగా గురువారం మండలంలోని సముద్రాల, పామూనూరు గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హనుమాన్ నాయక్,సుహాసినీలతో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారి డి.యస్ వెంకన్న పాల్గొని దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూభూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి రైతుల సమస్యలను స్వీకరిస్తున్నారన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా





కేసులు, హద్దుల నిర్ధారణ వంటి సమస్యలు.అలాగే పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వ పరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు,డిటీలు సంధ్యారాణి, అనిల్, ఆర్ఐ శ్రీకాంత్,సతీష్, రవీందర్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కోతి రేణుకా రాములు,గుండె విమల నర్సయ్య, పంచాయతి కార్యదర్శి నరేష్,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ప్రతిభ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి మే 8 (మేజర్ న్యూస్): జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు తమ ప్రతిభను పెంపొందించుకోవడానికి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ప్రతిభా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో 30 రోజులపాటు పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్మీడియట్, ఆపై చదువులు చదివిన నిరుద్యోగులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 19న ప్రారంభం కానున్న శిక్షణ కార్యక్రమంలో ఈనెల 19 నుండి 24 వరకు అర్థమెటిక్, 26 నుండి 31 వరకు రీజనింగ్, జూన్ 2నుండి 6 వరకు జనరల్ ఇంగ్లీష్, 9 నుండి 17వరకు సామాన్య అధ్యాయనం, 18 నుండి 24 వరకు మాక్ పరీక్షలు, రివిజన్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల సన్నదా కోసం నైపుణ్యాలు జ్ఞానోదయం పెంపొందించు కోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

## 20 లక్షల విలువైన ఎముకల విభాగానికి చెందిన సి ఆర్మ్ యంత్రం ములుగు ఆసుపత్రికి అప్పగింత

### కలెక్టర్ దివాకర టీఎస్ చేతుల మీదుగా అందజేసిన ఈసీఐఎల్ హైదరాబాద్ సంస్థ



ములుగు, సూర్యప్రతినిధి మే 8 (మేజర్ న్యూస్): సిఎస్ఆర్ లో భాగంగా ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రికి 20 లక్షల విలువ గల ఎముకల విభాగానికి చెందిన ఆపరేషన్ సిఆర్మ్ మెషిన్, ఓట్ లైట్, ఫ్రాక్చర్ టేబుల్ లను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ చేసిన గొప్ప పనిని అభినందించారు. భవిష్యత్తులో ఆసుపత్రికి ఉపయోగపడే ఇటువంటి మంచి పనులు చేయడానికి ముందుకు రావాలని సంస్థ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, ఇసిఐఎల్ ప్రతినిధులు సి. మురళీధర్, సుధన్షు కుమార్, ఎడ్ (ఫైనాన్స్), రంజన్ శ్రీవాస్తవ, ఏజీఎం పి వేణు బాబు, సీఎమ్ఓ, ఎస్ డి జిఎం ఎ రామకృష్ణ, డి షిరిషా, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధి, ఎం కుమార్, యూనియన్ ప్రతినిధి ఎ.సాంబమూర్తి, కార్పొరేట్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిపార్ట్మెంట్, డాక్టర్లు, వినయ్, శాంతి, బిక్షపతి, బింగి, ప్రవీణ్ రెడ్డి, నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

నడి కూడ మే 8 మేజర్ న్యూస్ సూర్య: గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నిర్వాహకులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. నడికుడ మండలంలోని చర్లపల్లి లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు





టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నారాయణ, తహసీల్దార్ నాగరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల ఎపిఎం రమాదేవి, ఎ ఈ ఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య కార్యక్రమాల లక్ష్య సాధనలో జిల్లాని ముందుంచాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 8, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పని తీరు పై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రములో ప్రసూతి సేవలతో పాటు డెలివరీ లు నెలకు 50 కి తగ్గకుండా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 15 కి తగ్గకుండా డెలివరీ లు చేయాలని సూచించారు . అలాగే గర్భిణి స్త్రీ కి సంబంధించి రిజిస్ట్రేషన్ నుండి మొదలు కొని ప్రసూతి అయ్యేవ రకు సేవాలోపం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ ప్రసూతి సేవల్లో ఎలాంటి సేవాలోపం జరుగకుండా



అవసరమైతే పై ఆసుప త్రులకు సమయాభావం లేకుండా తొందరగా పంపించాలని పేర్కొన్నారు జిల్లాలో మాతృ మరణాలను సున్నా కు తీసుకురావాలని సూచించారు .ప్రతి సబ్ సెంటర్ లో రోజుకి 50 కి తగ్గకుండా ఓపి సేవలు నిర్వహించాలని అలాగే సబ్ సెంటర్ స్థాయిలో రిజిస్టర్ లు, రికార్డు లు పూర్తిగా నవీకరిం చాలని తెలిపారు. అన్ని రిజిస్టర్ లలో అన్ని వివరాలు అందుబాటులో ఉంచా లన్నారు . ఎన్ సి డి సేవల వివరాలు తప్పులు లేకుండా ప్రతి విషయం పూర్తిగా రికార్డు చేయాలన్నారు . టీవీ పై ప్రత్యేక శ్రద్ధ తీస్కుంటూ సబ్ సెంటర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి టిబి నోటిఫికేషన్ పెంచాలని వైద్యాధికారులకు సూచించారు.జిల్లాలో అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న కంటి పరీక్షలను జూన్ 15 నాటికి పూర్తీ చేయాలనీ సూచించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి టి. హబ్ కి పంపే రక్త నమూనాలను కనీసం 25 కి తగ్గకుండా టి. హబ్ కి పంపాలన్నారు . ఎండా కాలములో వడ దెబ్బ కి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, తగిన ఆరోగ్య సలహాలు, తగినన్ని ఓ ఆర్ ఎస్ పాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు .ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించి ప్రజలకు వైద్య సేవలు అందించడం లో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. లేని పక్షం లో అట్టి ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు సమీక్షా సమావేశములో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, జిల్లా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కో ఆర్డినేటర్ డా.వీరంజనేయులు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.డి.రవీందర్ గౌడ్, డా.స్వర్ణ కూమారి, డా.సుదీర్, డా.అశోక్ కుమార్, డా.కమల్ హసన్, సామాజిక ఆరోగ్య కేంద్రాల సూపరింటెండెంట్ లు, స్పెషలిస్ట్ వైద్యులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

### సరస్వతి పుష్కరాల విధుల నిర్వహణకు డ్యూటీ రోస్టర్ తయారు


### టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 08 మేజర్ న్యూస్ :అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సరస్వతి పుష్కరాల విధుల నిర్వహణకు డ్యూటీ రోస్టర్ తయారు చేయడం జరుగుతుందనిటెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం సరస్వతి పుష్కరాల విధులు, పనులు పర్యవేక్షణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పుష్కరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని అన్నారు. తహసీల్దార్లు, ప్రోటోకాల్ విధులు, ఎంపీడీఓలు పారిశుధ్య విధులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఘాట్ వద్ద రెండు రోజుల్లో మొత్తం పారిశుద్ధ్య పనులు పూర్తి చేసి పరిశుభ్రం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని అన్నారు.పుష్కర విధులు కేటాయించిన అధికారులు శుక్రవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమయం చాలా తక్కువ ఉందని పనులు, ఏర్పాట్లు. ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. సరస్వతి. మాతా విగ్రహం ప్రారంభోత్సవం, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్ లు ఉచిత అన్నదానం ప్రతి అంశాన్ని పర్యవేక్షణ చేసేందుకు నియమించిన అధికారులు శుక్రవారం



నుండి పటిష్ట పర్యవేక్షణ చేయాలని, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి,అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు రావద్దు



### సమస్య తెలియగానే స్పందించాలి

### నిర్లక్ష్యం గా వ్యవహారిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 08, మేజర్ న్యూస్ సూర్య: ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్యలు రావద్దని ప్రతీ ఇంటికి తాగునీటి సరఫర సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు . గురువారం మండలాల వారీగా వివిధ శాఖల అధికారులతో తాగునీటి సరఫరా పైన ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకున్నారని, యాక్షన్ ప్లాన్ గురించి కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హల్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రివ్యూ చేసారు ఈ సందర్భంగా ాకలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా సంబంధిత శాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారుమండలాల వారీగాఎలాంటి తాగునీటి వనరులు ఉన్నాయి, అందులో నీటి నిల్వలు ఎంత మేరకు ఉన్నాయి, వేసవి కాలం అంతా అవి సరిపోతాయా, ఒకవేళ సరిపోక పోతే తీసుకోవాలిసిన ప్రత్యామ్నాయ చర్యల గురించి ఇరిగేషన్, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ అధికారులతో క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు ఎక్కడైనా మోటార్, పైప్ లు రిపేర్ లు వస్తే తన దృష్టి కి తీసుక వచ్చి మరమ్మత్తు పనులను చేయించాలన్నారు.పలానా దగ్గర



తాగునీటి సమస్య ఏర్పడింది అని తెలియగానే వెంటనే సంబంధిత శాఖ అధికారి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి ఆ సమస్య ను తీర్చి ప్రజలకు తాగు నీటి ని అందించాలన్నారు .ఈ విషయం లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు సమావేశం లో పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ ఆపరేటర్లు పనితీరు మెరుగుపర్చుకోవాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ ,మే 08 మేజర్ న్యూస్ సూర్య: కంప్యూటర్ ఆపరేటర్లు తమ పని తీరును మెరుగు పరుచుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాల యంలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో వారి పని తీరు, ఏమైనా సమస్యలు తదితర అంశాలపై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియాలోని అన్ని సెక్షన్లలో విధులు నిర్వర్తిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ఎప్పటికపుడు కొత్త సాఫ్ట్వేర్, సాంకేతికతను అందిపుచ్చుకుని, దానికనుగుణంగా పనితనంలో ప్రతిభ కనబరచాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్కు ఏ సెక్షన్ కేటాయించిన ఆ సెక్షన్ విధులు అంకిత భావంతో నిర్వర్తించేలా సిద్ధంగా ఉండాలని మేయర్ సూచించారు. సమావేశంలో ఐటీ మేనేజర్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా పనిచేసే వారికే పదవులు

### గ్రూపు తగాదాలతో పార్టీకి నష్టం చేస్తే ఊరుకునేది లేదు

### కలిసి పని చేస్తేనే విజయం సాధిస్తాం

### డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్



నర్సింహులపేట,మే08 సూర్య మేజర్ న్యూస్. నిస్వార్ధంగా పనిచేసే వారికే పార్టీ పదవులు వరిస్తాయని గ్రూపులు కట్టి పార్టీకి నష్టం చేస్తే ఊరుకునేది లేదని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు,పిసిసి అబ్జర్వర్ రవళి రెడ్డి,జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి హాజరయ్యారు.మండల అధ్యక్ష,గ్రామ కమిటీల పదవులకు దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ సమన్యాయం కల్పిస్తేనే పార్టీలో ముందుకెళ్తామని,కలిసి పని చేస్తేనే విజయం సాధిస్తామని అన్నారు.పార్టీ ఆదేశానుసారం శిరసా వహించాలని అన్నారు. గ్రూపులు,తగాదాలు లేకుండా పార్టీకి నష్టం కలిగించకుండా ఉండాలని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.గ్రూపులను పక్కకు పెట్టి సమిష్టిగా కలిసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, కడుదుల రామకృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దశ్రు నాయక్,తోట సురేష్,పల్లెల్ల శ్రీనివాసరావు,సోషల్ మీడియా ఇంఛార్జి చిర్ర సతీష్,యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ ,మహబూబ్ ఖాన్,అలువాల శ్రీనివాస్,జక్కుల ఉప్పలయ్య, లక్ష్మణ్, అమీర్ పాషా,గుద్దేటి శంకర్,వెన్నం రవీందర్ రెడ్డి,పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి,వేముల విజయ పాల్ రెడ్డి,నెలకుర్తి చంద్రా రెడ్డి,రాజేందర్,కాస యాకయ్య, ప్రశాంత్, గుగులోత్ రాజేందర్,శంకర్ ,డప్పుకాటి వెంకన్న,గుండగాని వెంకన్న పాల్గొన్నారు.

## కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన మేఘనను సన్మానించిన ఐటిడిఎడిడి పోశం



ఏటూరు నాగారం. మే 8 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా ' సూర్య తైక్వాండో అసోసియేషన్ ' ఆధ్వర్యంలో కరాటే లో కొమురం లావణ్య మాస్టర్ పర్యవేక్షణ లో శిక్షణ పొంది మార్చి 26,27 – 2025 తేది లలో నిర్వహించిన మొదటి ఇండియా – నేపాల్ అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ – 2025, హైదరాబాద్ లో నిర్వహించిన పోటీలలో 49 కిలోల కేటగిరిలో స్పారింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన మేఘన ను ఐ.టి.డి.ఎ.డి. డి. పోశం శాలువ కప్పి సన్మానించారు. మహిళలు తమని తాము స్వీయ రక్షణ కొరకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కరాటే లో శిక్షణ ఇస్తూ అంతర్జాతీయ స్థాయి లో గోల్ మెడల్ సాధించినందుకు ' సూర్య తై క్వాండో అసోసియెషన్ ' ములుగు జిల్లా వారిని, శిక్షకులు కొమురం లావణ్య గారి కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏ టి డి ఓ కోరం క్షేత్రయ్య, పేసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, కొమురం లావణ్య డిడి వెంట ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



గణపురం,రూరల్ మే 08 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన ఒంటెరు భాస్కర్ కు చెందిన పాడి గేదే బుధవారం రాత్రి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ఉదయం మేత కోసం బయటకు వెళ్లిన పాడి గేదె సాయంత్రం ఇంటికి రాకపోవడంతో ఉదయం భాస్కర్ బయటకు వెళ్లి చూడగా ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెంది కనిపించింది. సుమారు 70 వేల ఈరోజు చేసే గేదె మృతి చెందడంతో రైతు భాస్కర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

## బిజెపి మండల అధ్యక్షులుగా బుర్ర వెంకటేష్ నియామకం



చిట్యాల, మే 8 మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన బుర్ర వెంకటేష్ గౌడ్ ను రెండో సారి పార్టీ అధిష్టానం గురువారం నియమించింది. బుర్ర వెంకటేష్ గౌడ్ విద్యార్థి దశలోనే జాతీయ భావాలను అలవర్చుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్3, భారతీయ యువ మోర్చా ఆయనకు వివిధ హోదాల యువమోర్చా, మండల ప్రధాన కార్యదర్శిగా, అనంతరం బిజెపి మండల అధ్యక్షుడిగా నియమించింది. మేరకు బుర్ర వెంకటేష్ గౌడ్ ను రెండవ సారి భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తన నియామ కానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సం జయ్, ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నాగపురి రాజమౌళి గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగదిశ్వర్, దొంగల రాజేందర్, జిల్లా మండల నాయకులకు వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టాన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

# మాకు ఇందిరమ్మ ఇళ్ళలో అవకాశం కల్పించాలి

స్టేషన్ ఘనపూర్, మే08,మేజర్ న్యూస్(సూర్య):తనకు ముగ్గురు కొడుకులు ఉన్నారని పెద్ద కొడుకు భార్య పిల్లలతో వేరే ఉంటున్నాడని ఒక కొడుకు మృతి చెందగా మరో కొడుకు అనారాగ్యంతో బాధపడుతూ తనతోనే ఉంటున్నాడని భర్త కాలం చెల్లిపోయిన తనకు తన కోడలుకు పించన రావడం లేదని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన సట్ల భాగ్యమ్మ గురువారం వాపోయింది.తనకు కొంత స్థలం ఉందని ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ది దారులలో మొదటి లిస్టులో తన పేరు వచ్చిందని చివరి లిస్టులో తనపేరు లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అర్హత ఉన్నకూడా చివరి జాబితాలోని లబ్ది దారులలో తన పేరు ఎందుకు లేదని ఇందిరమ్మ కమిటీ సభ్యులను అడిగితే కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని అన్నారని ఆరోపించారు.తాను కూడా కాంగ్రెస్ పార్టీకే ఓటువేశానని గతంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామ సభ నిర్వహిస్తే తన పరిస్థితి ఎమ్మెల్యేకు వివరించడం జరిగిందని తెలిపారు.తనకుస్థలం ఉందని ఇల్లు లేక కిరాయి ఉంటున్నానని కిరాయి కట్టలేని దుస్థితిలో ఉన్నానని కనీసం ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తే తనకు ఒక



గూడు ఏర్పడుతుందన్నారు. సంబందిత అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లులో తనకు అవకాశం కల్పించాలని భాగ్యమ్మ వేడుకున్నారు.ఇందిరమ్మ ఇళ్ళు మొదటి జాబితాలో తనపేరు ఉందని చివరి జాబితాలో లేదని తాను నిరుపేదనని తనకు స్థలం ఉందని దిగోజు సదానంద చారి తెలిపారు.ఇల్లులు భూమిజాగలు ఉన్నవాళ్లనే ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులుగా ఎంపిక చేశారని అసలైన అర్హులను విస్మరించారని అందులో తాను ఒకడినని తనకు



లబ్ది దారులలో అవకాశం కల్పించాలని సదానంద చారి కోరారు.తనకు స్థలం ఉందని ఆస్థలం మధ్యలో తడకలు వేసుకుని జీవిస్తున్నానని తన పేరు



మొదటి జాబితాలో ఉందని చివరి జాబితాలో లేదని తనకు అన్ని అర్హతలు ఉన్నాయని అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లులో తనకు అవకాశం కల్పించాలని మునిగాల భాస్కర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం నిరుపయోగం కాకుండా ఉండాలంటే అధికారులు గ్రామంలో రీసర్వే చేసి అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లులో అవకాశం కల్పించాలని వారు కోరారు.

# బైకును ఢీ కొట్టిన ఇసుక లారీ... ఒకరి మృతి



కాటారం, మే 08, మేజర్ సూర్య న్యూస్: ద్విచక్రహానాన్ని ఇసుక లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చింతకాని క్రాస్ వద్ద గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం ధన్వాడ గ్రామానికి చెందిన తులసగారి రాజలింగు (59) వ్యవసాయం పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. గురువారం వ్యక్తిగత పనుల నిమిత్తం కొత్తపల్లికి వెళ్ళాడు. పనులు ముగించుకొని కాటారం వైపు తిరుగు పయనమయ్యాడు. ఈ క్రమంలో చింతకాని మూల మలుపు వద్ద రాజలింగు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న ఇసుక లారీ అదుపుతప్పి ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో రాజలింగు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడ మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై అభినవ్, మహా ముత్తారం ఎస్సై మహేందర్, ప్రొఫెషనరీ ఎస్సై గీతా రాథోడ్ చేరుకొని వివరాలు సేకరించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కాటారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘనపూర్, మే08,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండులో గురువారం మహిళలచేత కేక్ కట్ చేయించి ప్రయాణికులకు అలాగే బస్సులో ప్రయాణం చేస్తున్న వారితో పాటు ఆర్టిసి డ్రైవర్, కండక్టర్లకు భోజన ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘం నాయకుడిగా పని చేసి నేడు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణ శాఖ మంత్రి స్థాయికి పొన్నం ప్రభాకర్ చేరుకోవడం గర్వించదగిన విషయమన్నారు. ఎన్ఎస్ యూఐ నుండి మార్క్ ఫెడ్ చైర్మన్ గా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచి ఎంపీల ఫోరమ్ కన్వీనర్ గా ఉండి ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటు లో ఉద్యమంచేసి తెలంగాణ ద్రోహులు పొన్నం ప్రభాకర్ పైన పెప్పర్ స్ప్రే చల్లిన భయపడకుండా వారిపై తిరగపడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్య పాత్ర పోషించారని పేర్కొన్నారు. నేడు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అలాగే బీసీ కుల గణన ప్రారంభించడంలో ఆయన కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఆర్టీసీ కంట్రోలర్ ఈఎస్ బాబు,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా,జిల్లా నాయకులు



మామిండ్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కోరుకొప్పుల మధు, మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతికుమార్,నీల మహేష్,పెసరు సారయ్య,నలిమేల ఏలీయా,కొండ వేణు ముదిరాజ్, పొన్న మధు,జంపాల శ్రీకాంత్,శ్రీనివాస్, బోసు ఐలయ్య,సృజన్, రాహుల్,సందీప్,రేఖ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జల్ హి అమృత్ శిక్షణకు హాజరైన బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



## మెట్రో వాటర్ సప్లై సీవరేజ్ బోర్డ్ నిర్వహిస్తున్న మురుగునీటి శుద్ధీకరణ పద్దతుల పరిశీలన

వరంగల్, మే 08, మేజర్ న్యూస్ సూర్య: సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అర్బన్ గవర్నెన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, ఆస్కీ సంయుక్త ఆధ్వర్యం లో గురువారం హైదరాబాద్లో రాష్ట్రంలోని పది మున్సిపల్ కమిషనర్లతో (జల్ హి అమృత్ అటల్ మిషన్ ఫర్ విజువనెన్స్ అండ్ అర్బన్ ఇన్ ట్రాన్స్ఫ్ర్మేషన్) 2.0 క్రింద నిర్వహించిన ఒకరోజు శిక్షణ శిబిరం, కార్యశాలలో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.జల్ హి అమృత్ 2.0 లక్ష్యం, మురుగు నీటిని శుద్ధి చేసి పునర్వినియోగించడం ద్వారా నీటి నిర్వహణను మెరుగుపరచడం, శుద్ధి కర్మాగారాల నిర్వహణకు సమర్థవంతంగా చేయించడం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ నిర్వహి స్తున్న మురుగునీటి శుద్ధీకరణ పద్దతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యర్థజల పునర్వినియోగ వనరుల కేంద్రం ను ఏర్పాటు చేయడానికి, పట్టణ



వ్యర్థజల శుద్ధి ప్లాంట్లను బలోపేతం చేయడానికి అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ యొక్క శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, బయోసాలిడ్ నిర్వహణలోని కొన్ని ఉత్తమ పద్ధతులను బృందానికి క్షేత్రస్థాయి లో పరిచయం చేశారు. అలాగే అమృత్ 2.0 లక్ష్యాలు, ప్రోత్సాహక నిధులను సమర్థవంతంగా వినియోగిం చేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయడం మరియు సమీక్షించడం పై వర్క్ షాప్ లో అవగాహన కల్పించినట్లు కమిషన్ తెలిపారు

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవరెడ్డి

నెల్లికుదురు మే 8మేజర్ న్యూస్ (సూర్య) : రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్నిపరిరక్షించుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవరెడ్డిఅన్నారు. గురువారం మండలంలోని బంజార, శ్రీరామగిరి, మునిగలవీడు,రావిరాల గ్రామాలలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్అధ్యక్షతన జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగాగ్రామాలలో ర్యాలీగా గ్రామపంచాయతీ వరకు చేరుకొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని మార్చేకుట్ర బిజెపిచేస్తోందని దీంతో పేదప్రజల హక్కులకు భంగం కలిగేప్రమాదం ఉందని అందుకే లౌకిక శక్తులన్నీ ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు జాతీయ కాంగ్రెస్ పార్టీ తో కలిసి ఉద్యమించాలని ప్రజలను కోరారు.దేశంలో అనేక





సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు సేవ చేసిన ఏకైకపార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఉపాధి హామీ, అటవీ హక్కు చట్టంతోపాటు అనేక ఆర్థిక సంస్కరణలు కాంగ్రెస్ హయాంలోనే జరిగా యని, దేశభవిష్యత్తును మార్చే శక్తి కాంగ్రెస్ కు మాత్రమే ఉందన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీనాయక్,మండల నాయకులువలబోజు వెంకటేశ్వర్లు, రాస వెంకట్ రెడ్డి,నలమాస శ్రీనివాస్,తుళ్ల ప్రణయ్,ఎండి మౌలానా, పెరమాండ్లగుట్టయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మోజు అనిల్,బెల్లి నరసయ్య యాదవ్, ఇసంపల్లి వెంకటేష్,బండపల్లి కృష్ణ,గుంటూరు శ్రీనివాస్, బుద్దెవెంకన్న, రాజు, తుప్పతూరి సతీష్,కొలిపాక వెంకన్న,ఆవుల వెంకన్న, శీలం అశోక్,మాధురి ప్రశాంత్,నర్సింగ వెంకన్న,పగిడిపెల్లి రాములు,అర్జున్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎస్ఐ దంపతులు

నెల్లికుదురు, మే 8, మేజర్ న్యూస్ ( సూర్య ):నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన మంచాల వెంకన్న రామక్క దంపతుల తృతీయ కుమారుడు మంచాల నవీన్ సౌజన్య ల వివాహ వేడుక గురువారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్లో జరుగగా స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకు మునుపు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు వేరువేరుగా నూతన దంపతులను ఆశీర్వదించారు, ఆశీర్వదించిన వారిలో మండల నాయకులు, ఏ ఎస్సై గుంటుక యాకయ్య పోలీసులు, సిబ్బంది, తదితరులు వున్నారు.

# అసత్యాలను ప్రచారం చేయవద్దు

## అందరు శాంతియుతంగా ఉండాలి

## రానున్న బక్రిద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

## పరకాల ఏసిపి సతీష్ బాబు

## పరకాల పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్



పరకాల, మే 08, మేజర్ న్యూస్: భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఉద్రిక్తల నేపథ్యంలో ఎటువంటి గొడవలకు తావిచ్చే మెసేజ్ లు సోషల్ మీడి యాలో పోస్ట్ చేయరాదని, అసత్యాలను ప్రచారం చేయవద్దని పరకాల ఏసిపి సతీష్ బాబు తెలిపారు. గురువారం పరకాల పోలీస్ స్టేషన్ లో సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు హిందూ, ముస్లీం మత పెద్దతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసిపి సతీష్ బాబు మాట్లాడుతూ అందరు శాంతియుతంగా ఉండాలని రానున్న బక్రీద్ పండుగను ప్రశాతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్, ఎస్ ఐ లు శివకృష్ణ, ముస్లీం మత పెద్దలు, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.






## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

### బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 08 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మందు బాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురి అవుతున్నట్లు పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందు బాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు,రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో ఉన్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనిఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేశారు. బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ బుధవారం ఒక్కరోజే మొత్తం 221 మంది మందు బాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు, ఘన్పూర్40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చోప్పున కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందు బాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని. అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు .

# ఖరీదు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంటనే తరలింపు



### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ధాన్యం తరలించడం కోసం ప్రత్యేక అధికారులు

### కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

కేసముద్రం,మే 8, మేజర్ న్యూస్ (సూర్య): కొనుగోలు కేంద్రాలనుంచి ఖరీదు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలింపు ప్రక్రియను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కేసముద్రం మండలంలోనీ తాళ్లపూసపల్లి, కోరుకొండ పల్లి, కల్వల , మహమూద్ పట్నం, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రవాణా చేస్తూన్న ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ,రవాణా చేయు సందర్భాలలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ధాన్యం తరలించడం కోసం ప్రత్యేక అధికారులు దాన్యం తరలించడం కోసం ప్రత్యేక అధికారులుగా మరిపెడ క్లస్టర్ సర్కిల్ డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, మహబూబాబాద్ క్లస్టర్ కు మనోజ్, కేసముద్రం క్లస్టర్ కు రమేష్ లకు నియమించి ధాన్యం రవాణా చేయుటకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మాచారి, ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యం ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం టెలికాన్ఫరెన్స్ లు సమీక్షలు నిర్వహిస్తూ ధాన్యాన్ని వెంట వెంటనే తరలించడం కోసం



సిబ్బందిని కాంట్రాక్టర్స్ ని హమాలీలను సమన్వయ పరుస్తూ ధాన్యాన్ని తరలిస్తున్నారు.

#### డిమాండ్ కు అనుగుణంగా ముందస్తుగా లారీలు సిద్ధం...

డిమాండ్ కు అనుగుణంగా ముందస్తుగా లారీలను సిద్ధం చేసి రెడీగా ఉన్నారు. ధాన్యం కొనుగోళ్ల, రవాణా విషయంలో నిత్యం తనిఖీలు పర్యవేక్షణలు చేస్తూ కేంద్రాల నిర్వహకులను సిబ్బందిని హమాలీలను అటు రైతులకు సూచనలు చేస్తూ ఉన్నారు.కేంద్రాల నుండి మరింత వేగంగా రైస్ మిల్లులకు ధాన్యం వెళుతుంది. అన్లోడ్ చేసిన వెంటనే మళ్ళీ లారీలను సంబంధిత అవసరాలు ఉన్న కేంద్రాలకు పంపడం జరుగుతుంది. ఈ ప్రక్రియ నిరంతరం పర్యవేక్షణ చేయడం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 08, మేజర్ న్యూస్ సూర్య: యువత మాదక ద్రవ్యాల మాయలో పడకుండ బంగారు భవిష్యత్ కి బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్తి అభియాన్ క్రింద అవగాహన కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహించారు.ఈ సందర్బంగా మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన మీద గ్రామస్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, అటెండర్స్, మహిళా ఉద్యోగినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జిల్లా ₹కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ మహిళలందరూ గ్రామాలలో పురుషులు, యువతీ యువకులు మత్తు మందుకు, ఆల్కహాల్ కి, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండే విధంగా అవగాహన కలిగించాలన్నారు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించాలన్నారు మన జిల్లా మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏర్పడేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు.అనంతరం కంచి వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ ఎన్జీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే అటెండర్స్ కి, ఆశా కార్యకర్తలకు, పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీలు చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మహిళ కుటుంబంలో, సమాజంలో కీలక పాత్రను పోషిస్తుందన్నారు .ప్రతీ అమ్మ తన పిల్లలని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని మా అమ్మగారు కూడా నన్ను అలాగే పెంచడం వలన ఈరోజు నేను ఈ




స్థాయిలో ఉన్నానని తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ వారి అమ్మ గొప్పదనాన్ని గుర్తు చేసుకున్నారు .ప్రతి మహిళ ఉన్నతమైన విలువలను కలిగి ఉంటారని, వారి పిల్లలను క్రమశిక్షణతో, శ్రద్ధతో పెంచుతారన్నారు అమ్మ సేవలను వెలకట్టలేమని, అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఫ్లోరెన్స్ , వసంత , స్వరూప,తిరుమల , కంచి వెల్ఫేర్ సొసైటీ పరమేశ్వరి శర్మ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .



# ఉపాధ్యాయ ఉద్యమ విజయం

### యుయస్పిసి జాక్టో నేతల పై

### పెట్టిన కేసును కొట్టివేసిన న్యాయస్థానం

### హర్షం వ్యక్తం చేసిన టి.ఎస్.యు.టి.ఎఫ్ సభ్యులు

వరంగల్ మే 08 మేజర్ న్యూస్ (సూర్య) పిఆర్సి కొరకు ఇంద్ర పార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారని,కోవిడ్ ప్రోటోకాల్స్ అతిక్రమించారని ఆరోపిస్తూ2020 సంవత్సరంలో ఉపాధ్యాయ సంఘాలు పై పెట్టిన కేసును న్యాయస్థానం కొట్టివేయడంతో టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి),ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) సంయుక్త ఆధ్వర్యంలో పిఆర్సీ, బదిలీలు, ప్రమోషన్ల సాధన కోసం 2020 డిసెంబర్ 29 న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో మహా ధర్నా నిర్వహించారని.ఆ సందర్భంగా పోలీసులు అనుమతించిన సంఖ్యకంటే అదనంగా ఉపాధ్యాయులను సమీకరించారని, కోవిడ్ ప్రోటోకాల్స్ అతిక్రమించారని ఆరోపిస్తూ యుయస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి,టి లింగారెడ్డి,జాక్టో చైర్మన్ జి సదానందం గౌడ్ ల పై ఆరోజు ప్రభుత్వం కేసు నమోదు చేశారని,అట్టి కేసు పై 8వ తేదీన సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు 19 వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ తీర్పు వెలువరించారని,ఆరోపణలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున కేసును కొట్టివేస్తున్నట్లు వారిని నిర్దోషులుగా న్యాయమూర్తి ప్రకటించారని తెలిపారు.ఇది ఉపాధ్యాయుల న్యాయమైన పోరాటానికి పెద్ద విజయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుజన ప్రసాద్ రావు ,జిల్లా కోశాధికారి రవూఫ్, గుండు కర్ణాకర్, సిహెచ్ లింగారావు, సిహెచ్ రమేష్ బాబు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డిసిఓ వాల్యా నాయక్

### పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



మల్హర్, మే 08 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని ఎడ్లపల్లి, కొయ్యూరు, మల్లారం తాడిచర్ల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా డిసిఓ వాల్యా నాయక్ పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా కేంద్రాల వద్ద టార్పాలిన్లు కవర్స్ తో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు వహించాలని రైతులకు వెనువెంటనే ట్రక్ షీట్ లు అందజేసి కొనుగోలు చేసిన ధాన్యానికి మూడు నాలుగు రోజుల్లోనే ధాన్యం సొమ్ము రైతులకు చెల్లింపులు చేయాలి అన్నారు. కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు లో

# సద్వినియోగం చేసుకోవాలి




జఫర్ గడ్, మే 8 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఏడు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు మే 8 నుండి 25 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు పిల్లలకి స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ మ్యాథమెటిక్స్, ఆటలు పాటలు, తెలంగాణ కళారూపాలు వంటి పలు అంశాలను నేర్చుకునే అవకాశం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు అవసరమైన నోటు పుస్తకాలు, పెన్నులు మరియు ఇతర సామాగ్రి మొత్తం ప్రభుత్వం అందజేస్తుందని, వీటితో పాటు పిల్లలకు అల్పాహారం కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. సమ్మర్ క్యాంపు నిర్వహించ బడుతున్న హై స్కూల్ గ్రామాల్లోని పిల్లలు, తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం లో భాగంగా మూడు ప్రాథమిక పాఠశాలలో మండల పరిషత్ తిడుగు, మండల పరిషత్ ఉప్పుగల్, మండల పరిషత్ హిమ్మత్ నగర్ పాఠశాలల్లో , ఫ్యూచర్ రెడీ కార్యక్రమం లో భాగంగా మండల పరిషత్ కూనూరు పాఠశాలలో కంప్యూటర్ ద్వారా పిల్లలకు ప్రతిరోజు కంప్యూటర్ ఆధారిత విద్యను అందించడం జరుగుతుంది. కావున ఈ నాలుగు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఎఫ్ ఎల్ ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామ్ ను సద్వినియోగపరచుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిమ్మత్ నగర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏం జయ ప్రకాష్, ఎండి పర్వేజ్, కూనూర్, కే సీతారామయ్య , తమ్మడపల్లి జి, డి సదానందం తిడుగు, షారోని తిమ్మంపేట్, కౌసర్ ఉప్పుగల్, జి పద్మ జఫర్గడ్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాలంటీర్లు. కునూరు, తిడుగు , ఉప్పుగల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, భుక్య బాలోజీ, అధికారులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న గణపాక సుధాకర్

### దళితులకు సమాన విద్య, వైద్య సేవలను అందించాలని పోరాటం

### దళితుల అభ్యున్నతి కొరకు సుధాకర్ చేసిన సేవలకు దక్కిన అవార్డు

గోవిందరావుపేట, మే 8 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన గణపాక సుధాకర్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగిరి ప్రీతం చేతుల మీదుగా బుధవారం దళిత రత్న అవార్డును అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ నందు గల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగరి ప్రీతం చేతుల మీదుగా దళిత రత్న అవార్డును ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇంకా పనిచేస్తున్న గనపాక సుధాకర్ తెలంగాణ ప్రజా చైతన్య సమితి అనే సంఘాన్ని ఏర్పాటు చేసి దళితుల హక్కుల కోసం పోరాడుతున్నారు. దళితుల కోసం సమాన విద్యను, ఉచిత వైద్యాన్ని అందించాలని కోరుతూ ఒక ఉద్యమాన్నే నడిపారు. దళితుల కోసం చేసిన ప్రత్యేక సేవలే వారికి అవార్డు దక్కేలా చేశాయని అన్నారు. అలాగే సామాజిక ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. అలాగే అటవీ ప్రాంతంలో నివసిస్తున్న పేదలకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలు నాటడం లాంటి మహోన్నత కార్యక్రమాలు చేశారు. వారి సేవలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి దళిత రత్న అవార్డును బహుకరించింది. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపాక సుధాకర్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ దళితరత్న అవార్డును అందించిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నగరగరి ప్రీతంకి, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ కి, అలాగే నాకు ఈ పురస్కారం రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు దామోదర రాజనరసింహకి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్కకి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, అలాగే నన్ను అడుగడుగున ప్రోత్సహించిన వారికి ఈ సందర్భంగా సుధాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పురస్కారం లభించడం నాకు మరింత బాధ్యత పెరిగిందని, నా దళిత సోదరుల కోసం, వారి హక్కుల కోసం, వారి చైతన్యం కోసం పోరాటాలు చేస్తానని ఈ సందర్భంగా సుధాకర్ అన్నారు.



# ఘనంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



ఏటూరునాగారం. మే 8 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఏటూరు నాగారంలో గురువారం ఘనంగా జరిగాయి. రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఎదుట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, ఇతర నాయకులతో కలిసి శ్రీనివాస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ములుగు జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్లతో, మంగపేటలో రూ. 52 లక్షలతో నూతన బస్టాండు, ఏటూరునాగారంలో రూ. 4.50 కోట్లతో బస్ డిపో మంజూరు చేయడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవా దాలు తెలిపారు. ఈ అభివృద్ధి ఏజెన్సీ ప్రజల రవాణా అవసరాలను తీర్చడమే కాకుండా ఆర్థికంగా అభివృద్ధి






చెందడానికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.మంత్రి ప్రభాకర్, సీతక్కలు ఏజెన్సీ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిం చాలని ఆయన ఆకాంక్షించారు. ఏటూరునాగారం బస్ డిపో మంజూరుతో మండలానికి రవాణా శాఖ ద్వారా ఉద్యోగ అవకాశాలు, సౌకర్యవంతమై న ప్రయాణ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల కమల దళపతిగా గుర్రపు నాగరాజు గౌడ్


### పార్టీలో క్రమశిక్షణ కలిగిన యువ నేతగా గుర్తింపు

### అధిష్టానం ఆదేశాలతో నియామకపు ఉత్తర్వులు

టేకుమట్ల మే 08 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కమల దళపతిగా అంకుశాపురం గ్రామానికి చెందిన గుర్రపు నాగరాజు గౌడ్ నియమితులయ్యారు. ఏప్రిల్ 3, 1993న మండలంలోని అంకుషాపురం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మి-కీ:శే: రాయకొమురు దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన గుర్రపు నాగరాజు గౌడ్ ఇంటర్మీడియట్ వరకు విద్యనభ్యసించాడు. గత 8 సంవత్సరాల క్రితం దేశభక్తి భావాలు కలిగిన భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితుడై..బిజెపి నాయకుడు కాసర్ల అరవింద్ రెడ్డి నాయకత్వంలో బిజెపిలో చేరాడు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ..పార్టీ పెద్దల మనసును గెలుచుకున్నాడు. పార్టీ ఇచ్చే కార్యక్రమాలతో పాటు..ప్రజా సమస్యలపై గళమెత్తడం ఆయన నైజం. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే ఆయన..పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేస్తుండేవాడు. అలాగే ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ..మండలంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుని..మంచి నాయకునిగా ఎదిగి..ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు. ఈ క్రమంలో పార్టీ నాయకత్వం ఆయనకు బిజెపి బూత్ కమిటీ కన్వీనర్ గా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చింది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ..ఆయనకు ఇష్టమైన రాజకీయ నేత అయిన ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తానని,



అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగు తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి మండలంలో కాషాయ జెండా ను రెపరెపలాడేలా కృషి చేస్తానని ఆయన ఈ సంద ర్భంగా భాజపా నాయక త్వానికి హామీనిచ్చారు. అనం తరం ఆయన మాట్లాడారు. తనపై నమ్మకంతో తనకు ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించేందుకు కృషి చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నాగపూరి రాజమౌళి గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగదీశ్వర్, దొంగల రాజేందర్ మరియు జిల్లా మండల నాయకులకు నాగరాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# వాసవి మాతకు పంచామృతాలతో పూజలు

జఫర్ గడ్,మే 8 మేజర్ న్యూస్ సూర్య: లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవిమాతకు ఆర్యవైశ్య మహిళలుపంచా మృతాలతో విశేష పూజలు చేసారు.జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘంలో కొలువుదీరిన వాసవి అమ్మవారికి రెండో రోజు గురువారం నాడు అమ్మవారిని స్తుతిస్తూ..లోక కళ్యాణం కోసం పంచామృతాలతోపీఠం అధి పతి అనీల్ ఆధ్వర్యంలోమహిళలు పెద్ద ఎత్తున పూజాధికాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పౌరోహితులు అనీల్ ఈ పూజా కార్యక్రమ విశిష్టతనువివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలు,ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటో రథయాత్రను జయప్రదం చేయండి

### ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్

స్టేషన్ ఘనపూర్,మే08, మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 27 న ఆటో రథ యాత్రను జయప్రదం చేయాలని ఆటో జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్,స్టేషన్ ఘనపూర్ మండలాధ్యక్షుడు గుర్రం మధుమేహన్ పిలుపుని చ్చారు. ఇందులో భాగంగా గురువారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మధుమోహన్ ఆధ్వర్యంలో రథయాత్ర కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంద రవికుమార్,మధుమోహన్ మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మే 25 న మెదక్ జిల్లా న్సర్సాపూర్ నుంచి 27 న హైదరాబాద్ వరకు యాత్ర ఉంటుందని అనంతరం ఇందిరా పార్కులో మధ్యాహ్నం 2 గంటలకు ఆటో ఆకలి కేకలు మహా సభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జరిగిన ఆటో డ్రైవర్ల ఆత్మ హత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.అదేవిధంగా మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబానికి నష్టపరిహారం



చెల్లిస్తూ ఆకుటుంభంలో ఒకరికి ఉపాధి కల్పించాలని కోరారు.మహాలక్ష్మి పథాకానికి ప్రత్యామ్నాయంగా ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12000 లు సంవత్సరానికి కాకుండా నెల నెల ఇవ్వాలని డిమాండ్ చేశారు. 25 నుంచి 27 వరకు జరిగే ఆటో రథయాత్ర ఆకలి కేకలు మహా సభలో రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ శివునిపల్లి అధ్యక్షుడు పార్నంది భిక్షపతి,ఉపాధ్యక్షుడు బొట్టు అశోక్,తిమ్మంపేట అధ్యక్షుడు గాదె శంకర్,ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్,తమ్మడపల్లి (ఐ )అధ్యక్షుడు రడపాక కుమార్,ఉపాధ్యక్షుడు రడపాక జయపాల్, వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### తిర్మలగిరి, దమ్మన్నపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల తనిఖీ

రేగొండ, మే 08, మేజర్ న్యూస్ (సూర్య) : రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం రేగొండ మండలంలోని దమన్నపేట రైతు వేదిక, తిరుమలగిరి గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో తహశీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామి ల ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి





రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు స్వీకరించిన సమయంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు నాలుగవ రోజులో భాగంగా తిర్మలగిరి గ్రామంలో 380 దరఖాస్తులు, దమ్మన్నపేట గ్రామ సదస్సులో 361 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామిలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ రవి, రేగొండ, గణపురం తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామి తదితర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గణపురంలో కొనసాగుతున్న బాల్ బ్యాట్మెంటన్ వేసవి శిక్షణ

### ఆసక్తి చూపిస్తున్న యువకులు

### 35 రోజులపాటు కొనసాగనున్న శిక్షణ

గణపురం,మే 08 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వేసవి బాల్ బ్యాట్మెంటన్ శిక్షణ తరగతులు మండల కేంద్రంలో కొనసాగుతున్నాయిఈనెల 01 నుండి జూన్ 6 వరకు ఈ శిక్షణ తరగతులు కొనసాగనున్నాయి. జిల్లా





యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా కోచ్ మాడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో యువకులకు బాల్ బ్యాట్మెంటన్ లో మెలకువలు నేర్పిస్తున్నారు. 22 మంది యువకులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడలను భావితరాలకు అందించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని కోచ్ మాడిశెట్టి రవీందర్ తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ సందర్భంగా యువకులు ఎంతో ఆసక్తి చూపుతున్నారని అన్నారు.

## బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేత



చిట్యాల,, మే 8 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు వారు పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను గురువారం ఎస్ఐ శ్రవణ్ కుమార్, శిక్షణ ఎస్ఐ హేమ అందించారు. భూపాలపల్లి కి చెందిన మేడిపల్లి కుమార్, మండల కేంద్రానికి చెందిన అవినాష్, గుండ తిరుపతి, నేరేడుపల్లి గ్రామానికి చెందిన తుపాకుల రాజేందర్ లకు చెందిన మొబైల్ ఫోన్ లు పోగొట్టుకొని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు మొబైల్ ఫోన్ లను సీఈఐఆర్ పోర్టల్ మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకి పోలీస్ స్టేషన్ లోజూ అందజేశారు. మొబైల్స్ ని గుర్తించడంలో సహాయ పడిన కానిస్టేబుల్ లాల్ సింగ్ ను ఎస్సై అభినందించారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసులు



చిట్యాల, మే 8 మేజర్ న్యూస్: మండలంలోని మానేరు చలి వాగుల నుండి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. చలివాగును ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న కాసాని రవి అందుకుతండ కి చెందిన ఒక ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మండల సమాఖ్య అధ్యక్షురాలుగా రజిత



టేకుమట్ల మే 08 మేజర్ న్యూస్ సూర్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధనలక్ష్మి మండల సమాఖ్య అధ్యక్షురాలుగా గువ్వాడి రజితను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య ఎన్నికలలో మండల అధ్యక్షురాలుగా గువ్వాడి రజిత, కార్యదర్శిగా బండి శ్రీజ, కోశాధి కారిగా అబ్బేంగుల రాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని డిపిఎం సోమయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధనలక్ష్మి మండల సమాఖ్య ఆధ్వర్యంలో 26 గ్రామైక సంఘాలు కొనసాగుతున్నాయని ఇట్టి సంఘాలలో కొనసాగుతున్న సభ్యులందరని ఎప్పటికప్పుడు సంఘ కట్టుబాట్లు, బ్యాంకులలో పొదుపు, అప్పు లావాదేవీల క్రమ పద్ధతిలో లావాదేవీలను నిర్వహించాలని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం మహిళా సంఘాల సభ్యులందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు మండల సామక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి వాక్యాలు

# రాష్ట్ర ప్రతిష్టకు భంగం



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయకర్ రావు

వర్ధన్నపేట మే 8 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్రం యొక్క ప్రతిష్ట భంగం కలిగే విధంగా ఉన్నాయని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్ లో బుధవారం వర్ధన్నపేట, ఐలోని మండలాల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎర్రబేల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పరిపాలన అనుభవం లేని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే పాలన చేతగాక రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పోరాటం చేసి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర భాగాన నిలబెట్టాలని పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపించి రాష్ట్ర ప్రజల బాగోగులను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ రాష్ట్రాన్ని పరిపాలిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టవిధంగా ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం శోచనీయమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకోవడం కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ సత్తా చాటాలని ప్రతి ఒక్క ముఖ్య నాయకులకు , కార్యకర్తలకు యూత్ విభాగానికి వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలిపే దిశగా కష్టపడాలని ప్రతి ఒక్కరికి



దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు లలిత యాదవ్ మార్గం బిక్షపతి అన్నమనేని అప్పారావు , తుల కుమారస్వామి, గుజ్జ గోపాలరావు, సిల్వర్ కుమారస్వామి, మాధవరావు, గోధుమల మధు, కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొరం తరలింపును అడ్డుకున్న కొండా వర్గీయులు

## సంధించని మైనింగ్, ఎస్సారెస్పీ అధికారులు

## బహిర్గతమైన కొండా వర్సెస్ రేవూరి వర్గపోరు

గీసుగొండ మే 08 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో ఎస్సారెస్పీ కెనాల్ నుండి తరలిస్తున మొరాన్ని కొండా వర్గీయులు అడ్డుకున్నారు.. వివరాల్లోకి వెళితే ఎమ్మెల్యే రేవూరి వర్గానికి చెందిన చాడ కొమురా రెడ్డి టిప్పర్ ల ద్వారా తరలిస్తున్న మొరంను కొండా వర్గానికి చెందిన వీరగొని రాజ్ కుమార్,కొండా అనుచరులు అడ్డుకొని రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు.చాడ కొముర రెడ్డి అక్రమంగా మొరం తరలిస్తున్నారని,భారీ గుంతలతో కాలువ గట్టు తెగిపోయే ప్రమాదం ఉందని గీసుకొండ రెవెన్యూ అధికారులకు, పోలీస్ లకు సమాచారం తెలుపగా యస్ ఐ ప్రశాంత్ బాబు,ఆర్ ఐ సాంబయ్య, లు అక్కడికి చేరుకొని అనుమతులను పరిశీలించారు. ప్రతిపాదిత స్థలం,సంబంధిత శాఖలకు సంబంధించిన అధికారులు అక్కడ లేకపోవటంతో యస్ ఆర్ యస్ పి అధికారులకు, మైనింగ్ అధికారు లకు కాల్ చేయగా వారు స్పందించక పోవటంతో టిప్పర్లను,జేసిబి నీ అక్కడి నుండి తరలించారు.ఈ విషయమై చాడ కొమురా రెడ్డి నీ వివరణ కోరగా 8వ తేది నుండి 12 వ తేది వరకు 5 రోజులు మొరా తీయుటకు అనుమతులు తీసుకున్నామని తెలిపారు.కాగా మండలంలో కొండా వర్సెస్ రేవూరి వర్గపోరు మరోసారి బట్టబయలైంది.



## బాధిత కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్, మే08,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో 4 వ వార్డులోని మారపాక (రేకుల) వెంకటయ్య అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందారు.ఈ సందర్భంగా గురువారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నాగరబోయిన యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు , గ్రామ పెద్దలు మారపాక ఎల్లస్వామి,మారపాక ప్రభాకర్, మారపాక రాజు, మారపక శ్రీనివాస్, మారపాక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



రాయపర్తి,మే 8(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బక్కతట్ల శేఖర్ యాదవ్ వివాహ వేడుక పాలకుర్తి మండల కేంద్రంలోని గురువారం బృందావన్ గార్డెన్ లో జరగగా వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి బహుమతులను అందజేశారు వారి వివాహ వైవాహిక జీవితం అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పి ఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, మాజీ మండలాధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, బక్కతట్ల సాయిలు, కసర బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు టీ షర్టు పంపిణీ



రాయపర్తి మే 8(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని మురిపిరాల గ్రామానికి చెందిన హమాలీ కార్మికులకు గురువారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి టీ షర్ట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హమాలీ కార్మికులు మాట్లాడుతూ తమకు టీ షర్ట్ లు అందజేసిన శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ అని రెడ్డి యాకుబ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్, పార్టీ ముఖ్య నాయకులు బొమ్మెర మహేష్, హమాలీ కార్మికులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగాదేవి కి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి




పాలకుర్తి మే 08 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మంచుప్పుల గ్రామంలో గొల్లకురుమ ల ఆరాధ్య దైవం అయినా గంగాదేవి తల్లి కి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సోదరుల ఆరాధ్య దేవత అయిన గంగాదేవి తల్లిని వారు భక్తిశ్రద్ధలతో మన తెలంగాణ సాంప్రదాయమైన బోనంతో అమ్మవారికి నైవేద్యం సమర్పించిన తర్వాత వారి వ్యవసాయ భూములలో నైవేద్యాన్ని భూతల్లికి కూడా సమర్పించి వారి కుటుంబ సభ్యులను పాడి పంటలు పండాలని వారు వేడుకుంటారని అన్నారు. అలాంటి ఆ చల్లనితల్లి ఆశీస్సులు యాదవ సోదరులపైన మరియు మంచుప్పుల గ్రామం పైన పాలకుర్తి నియోజకవర్గం ప్రజల పైన ఉండాలని ఆయన ప్రార్థించారు. అనంతరం గొల్ల కురుమ పెద్దలను ఎర్రబెల్లి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పబ్బతి వెంకట్ రెడ్డి, వాసు రావు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ కలిగి ఉన్న సర్వేయర్లు దరఖాస్తులు చేసుకోవాలి

### పాలకుర్తి తహసిల్దార్ నాగేశ్వరచారి



పాలకుర్తి మే 08 మేజర్ న్యూస్ (సూర్య)భూ సర్వేలు చేసేందుకు లైసెన్స్ కలిగి ఉన్న సర్వేయర్లు దరఖాస్తులు చేసుకోవాలని పాలకుర్తి తహసీల్దార్ నాగేశ్వరరావు చారి తెలిపారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగేశ్వర చారీ మాట్లాడుతూ భూమికి సంబంధించిన సేవలను కోరుకునే పౌరుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భూ భారతి (భూమిలో హక్కుల రికార్డు) చట్టం, 2025ను తీసుకొచ్చిందని తెలిపారు. రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ సహాయంగా రాష్ట్రంలో దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్‌లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. ఈ లైసెన్స్డ్ సర్వేయర్‌లకు శిక్షణ ఇచ్చి జిల్లాల్లో భూ సర్వేల కోసం నియనిస్తారన్నారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిందని, తేది 05.05.2025 నుండి 17.05.2025 వరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తుందని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

# తలసేమియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




మరిపెడ,మే 08,మేజర్ న్యూస్(సూర్య):తలసేమియా దినోత్సవం సందర్భంగా మరిపెడ మున్సిపాలిటీ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర రక్త కణాలలో ఉండే హిమోగ్లోబిన్ ను శరీరం తగినంతగా ఉత్పత్తి చెయ్యనప్పుడు ఏర్పడే రక్త వ్యాధినే తలసేమియా వ్యాధి అంటారు. హిమోగ్లోబిన్ రక్తంలోని ఆక్సిజన్ ను శరీరంలోని వివిధ భాగాలకు తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఇది ఆల్ఫా, బీటా అనే రెండు ప్రోటీన్లతో ఏర్పడుతుంది. తలసేమియా వ్యాధిగ్రస్తులలో ఎముక మజ్జ (బోన్ మ్యారో) శరీరానికి కావలసిన హిమోగ్లోబిన్ లేదా ఎర్ర రక్త కణాలను తయారు చేయకపోవడంతో శరీరంలోని అన్ని కణాలకు తగినంత ఆక్సిజన్ సరఫరా అందదు అన్నారు. ఎక్కువగా రెండు సంవత్సరాల లోపు గల పిల్లలకే ఎక్కువ వ్యాప్తి చెందుతుందన్నారు. శరీరంలో ఎర్ర రక్త కణాలు లేదా హిమోగ్లోబిన్ ఉండవలసిన మోతాదులో లేనప్పుడు ఈ వ్యాధి తోపాటు రక్తహీనత సమస్య కూడా కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,సాయి శ్రీ,సిరి,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,సూపర్వైసోర్స్ కృష్ణ,ఆచార్యులు, ఏఎన్ఎంఎస్ సరళ, నర్సబాయ్,ఝాన్సీ,శ్రీదేవి, నాగమణి ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ కార్యక్రమం



### పాల్గొన్న జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం సేవాదళ్ అధ్యక్షుడు నాగమల్ల సోమేశ్వర్

పాలకుర్తి మే 08 మేజర్ న్యూస్ (సూర్య)వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో, పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గత 7 రోజులుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం సేవాదళ్ అధ్యక్షుడు నాగమల్ల సోమేశ్వర్ అన్నారు. జనగామ జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు రాపాక ఉదయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలుగాఉప్పల జయలక్ష్మి చంద్రమౌళిలి దంపతులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమ సహాయాన్ని అందించారు. వారి సహకారానికి మండల ఆర్యవైశ్య సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవా భావనను పెంపొందించేందుకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఆర్యవైశ్య సంఘం అభిప్రాయపడుతోంది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అదనపు కార్యదర్శి పబ్బా సంతోష్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బోనగిరి శ్రీనివాస్,మండల యువజన సంఘం కార్యదర్శి ఉప్పల సాయి, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు గజ్జి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్‌కు డాక్టరేట్

హసన్‌పర్తి, మే 08, మేజర్ న్యూస్ (సూర్య). పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల గ్రామానికి చెందిన మందల రవీందర్ రెడ్డికు డాక్టరేట్ డిగ్రీ లభించింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ నుండి "రిప్రజెంటేషన్ ఆఫ్ చైల్డ్ అండ్ ఫ్యామిలీ ఇన్ ది సెలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ సుధామూర్తి" అనే అంశంపై ఆయన పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఆయనకు పరిశోధన మార్గదర్శకులుగా ప్రొఫెసర్ ఏ. కిషోర్ కుమార్ రెడ్డి



మార్గనిర్దేశనం చేశారు. రవీందర్ రెడ్డి గత 12 సంవత్సరాలుగా సాంకేతిక విద్యాశాఖలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కాటారం పాలిటెక్నిక్ కళాశాలలో పని చేస్తున్నారు. సుధామూర్తి రచనల ఆధారంగా కుటుంబ, శిశు సంబంధిత అంశాలపై చేసిన ఈ పరిశోధనకు మంచి గుర్తింపు లభించింది. డాక్టరేట్ అందుకున్న రవీందర్ రెడ్డిని కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరులు హర్షాతిరేకాలతో అభినందించారు.

## జానపద కళ మహోత్సవం సందర్బంగా కళాకారుల ర్యాలీ




పాలకుర్తి మే 08 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో శ్రీ వెంకటేశ్వర జానపద కళక్షేత్రం సంస్థ నిర్వాహకులు గడ్డం హరికృష్ణ ఆధ్వర్యంలో జానపద కళ మహోత్సవం ఘనంగా జరిగాయి. పాలకుర్తి మండలంలోని గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు కళాకారులతో భారీగా ర్యాలీ నిర్వహించారు. తదనంతరం రాజీవ్ చౌరస్తాలో కళాకారులు తమ కళలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు డోళ్లు డప్పులు,జానపద%ఎ%కళాకారులు,బోనాల కోలాటం,చిందు యక్షగానం,గంగిరెద్దుల విన్యాసాం,శారదా కళాకారుల ఈ ప్రదర్శనలు ప్రజలను ఎంతోగానో ఆకట్టుకున్నాయి.

### నేడే డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం....



మహబూబాబాద్ మే 8 మేజర్ న్యూస్ (సూర్య)నేడు మహబూబాబాద్ డిపో లో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహించబడుతుందని డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.డయల్ యువర్ డిఎం కార్యక్రమము మధ్యాహ్నం 03:00 నుండి 04:00 గంటల వరకు క్రింది సెల్ నెంబర్ కు కాల్ చేసి మీ యొక్క సలహాలు,సూచనలు ఇవ్వవలసిందిగా కోరారు .ఇట్టి కార్యక్రమంలో మహబూబాబాద్ పరిసర ప్రజలు, ప్రయాణికులు పాల్గొని తమ,తమ సలహాలు, సూచనలు ఇవ్వవలసిందిగా డిపో మేనేజర్ కోరారు.ఫోన్ నంబర్...8500324880.

### ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



దంతాలపల్లి,మే 8 ( సూర్య న్యూస్): మండలంలోని దాట్ల గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దుబ్బన వీరభద్రం గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధమైనదని సుమారు రు 20 వేల నష్టం వాటిల్లినట్టు తెలిపారు.పేద రైతు అరుకాలం కష్టపడి పశు వుల కోసం దాచుకున్న గడ్డివాము దగ్ధమవడంతో కన్నీటి పర్యంతం అయ్యారు.ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చూడాలని రైతు వేడుకున్నాడు.

# ప్రభుత్వ పాఠశాలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి




### పాలకుర్తి మండల ఎంపీడీఓ రాములు, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య

పాలకుర్తి మే 08 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులు ప్రారంభమయ్యాయని పాలకుర్తి ఎంపీడీఓ రాములు, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య లు తెలిపారు. మండలంలో పాలకుర్తి,బమ్మెర ,గూడూరు ,ఇరవెన్ను, తొర్రూరు, చెన్నూరు, వావిలాల, మల్లంపల్లి ఉన్నత పాఠశాలల్లో క్యాంపులు నిర్వహించబడతాయని వారు తెలిపారు.ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు తేది మే 08 నుండి 25వ తారీకు వరకు 15 రోజులు ఈ క్యాంప్ లు నిర్వహించబడతాయని అన్నారు.

వీటిలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్, డాన్స్, యోగ ,హ్యాండ్ రైటింగ్ ,పెయింటింగ్ ,స్పోకెన్ ఇంగ్లీష్ ,సాంగ్స్ ,ఇండోర్ గేమ్స్ విద్యార్థులకు నేర్పబడతాయి.ప్రతిరోజు విద్యార్థులకు స్నాక్స్ అందించబడతాయి.వావిలాల ఉన్నత పాఠశాలలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ తో కలిసి క్యాంపును ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు మాట్లాడుతూ విద్యార్థులు ఈ వేసవి సెలవులను సక్రమంగా వినియోగించుటకు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఈ క్యాంపులు ఉపయోగపడతాయని అన్నారు .మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం చాలా మంచి కార్యక్రమాన్ని చేపట్టినదని తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని సమ్మర్ క్యాంపులకు పంపించాలని వారిలో నైపుణ్యాల పెంపుదలకు కృషి చేయాలని తెలియజేశారు.వావిలాల పాఠశాల చైర్మన్ శ్రీమతి కొనుకటి రాణి యాకోబు రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్, మంజుల, కవిత, రాణా ప్రతాప్ ,శరత్ మాజీ చైర్మన్లు లింగయ్య కుమారస్వామి చెన్నూరులోప్రధానోపాధ్యాయు లు పూస్కూరి రమేష్ అక్కడి గ్రామ ప్రముఖులు కారు పోతుల శ్రీనివాస్, రాజేశ్వరరావు ,కళింగ రావు, వేణు ,వెంకటయ్య ,మొలుగూరి యాకన్న ,దొంతమల్ల గణేష్, జంపాల అంజయ్య ,నాజర్ వెంకటేశ్వరరావు ,సరేష్ బమ్మెర గ్రామంలో ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు,మంజుల సమ్మర్ క్యాంపు వాలంటరీ జంపాల సౌమ్య,రాసాల నందిని, జంపాల రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు





కమలాపూర్ మే 08 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘం ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి అనేక సమస్యలపై పోరాటం నిర్వహించారని అన్నారు. 2009 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ నుండి గెలిచి ఆ ఎన్నికల్లో గెలుపొందిన వారిలో అతి చిన్న వయస్కుడిగా చెరగని ముద్ర ను వేసుకున్న నాయకుడు అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని పెప్పర్ స్ప్రే కి కూడా గురయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటికీ నమ్ముకున్న సిద్ధాంతం కొరకు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన తలగకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారని ఏఐసీసీ ఆదేశాల మేరకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్నారని అన్నారు. పార్టీని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటే కచ్చితంగా ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని విశ్వసించడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉదాహరణ అని అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా మరెన్నో ఉన్నత పదవులను చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సముద్రాల కృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, నెగ్గుల లింగయ్య, కిన్నెర కృష్ణమూర్తి ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ రిక్కల నారాయణరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు పొడేటి బిక్షపతి, హనుమాన్ ప్రసాద్,బొల్లం రాజిరెడ్డి, చెరుపల్లి రామచంద్రం, కెత్తే రవి, పెరుమండ్ల పరశురాములు, వాసాల శ్రీనివాస్, గూడెపు మొగిలయ్య, పుల్ల శోభన్ బాబు, పాక శ్రీనివాస్, మొగిలిచర్ల శ్రీనివాస్, శనిగరపు రమేష్, శ్రీకాంత్, మాట్ల రాజేష్, కొలుగూరి కుమార్,శనిగరపు దినేష్ పాల్గొన్నారు.

## కౌకొండలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తల అవగాహన సదస్సు..





నడి కూడ మే 8 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం కౌకొండ గ్రామంలో ప్రొఫసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేతలు డా. ఓం ప్రకాష్ (కిటక శాస్త్రవేత), డా. మాదేవి (ఆగ్రోనమీ), మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ వారి ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" రైతుల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతు తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చులను తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలు వినియోగం, రైతు సోదరులు కొనుగోలు చేసిన విత్తనాలు,ఎరువులు మరియు పురుగుల మందుల రసీదులను భద్రపరుచుకోవడం, పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, చెట్లను పెంచడం, సాగు నీటిని ఆదా చేయడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించండం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు జోరు ప్రశాంత్, జలగం ప్రదీప్, కిన్నెరా చికిత, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, కౌకొండ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టులు ఐక్యత చాటాలి. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ .



హసన్‌పర్తి, మే 08, మేజర్ న్యూస్ (సూర్య).హసన్ పర్తి మాదిగ జర్నలిస్ట్ లు ఐక్యత చాటాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం హసన్ పర్తి మండల కేంద్రంలో మాదిగ జర్నలిస్టు ల ఫోరం హసన్ పర్తి మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... మంద కృష్ణమాదిగ 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా ఎస్సీ ల వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు. సాధించిన వర్గీకరణ మాదిగ మాదిగ ఉప కులాలు త్వరలోనే ప్రభుత్వం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ రాబోతుంది వారిని చైతన్య పరిచే బాధ్యత మీపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎంజేఎఫ్ మండల అధ్యక్షుడు సందెల రాజు మాట్లాడుతూ.. మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు పోరాడుతామని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి, వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలని, జర్నలిస్టుల పై దాడులు చేసే దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ గౌరవ అధ్యక్షులు రాజారావు బిక్షపతి, సింగారపు బాబు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, సహాయ కార్యదర్శి కోడేపాక శ్రీకాంత్, ఎంజేఎఫ్ నాయకులు ఎర్ర కుమార్, గరిగే శ్రీను దేవు,సందెల కిషోర్, బొక్క రాజు, జన్ను అభిషేక్, పోగుల రాజ్ కుమార్,రేణిగుంట్ల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి








## పాలకుర్తి మండల ఎంపీడీఓ రాములు, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య

పాలకుర్తి మే 08 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులు ప్రారంభమయ్యాయని పాలకుర్తి ఎంపీడీఓ రాములు, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య లు తెలిపారు. మండలంలో పాలకుర్తి,బమ్మెర ,గూడూరు ,ఇరవెన్ను, తొర్రూరు, చెన్నూరు, వావిలాల, మల్లంపల్లి ఉన్నత పాఠశాలల్లో క్యాంపులు నిర్వహించబడతాయని వారు తెలిపారు.ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు తేది మే 08 నుండి 25వ తారీకు వరకు 15 రోజులు ఈ క్యాంప్ లు నిర్వహించబడతాయని అన్నారు.వీటిలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్, డాన్స్, యోగ ,హ్యాండ్ రైటింగ్ ,పెయింటింగ్ ,స్పోకెన్ ఇంగ్లీష్ ,సాంగ్స్ ,ఇండోర్ గేమ్స్ విద్యార్థులకు నేర్పబడతాయి.ప్రతిరోజు విద్యార్థులకు స్నాక్స్ అందించబడతాయి.వావిలాల ఉన్నత పాఠశాలలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ తో కలిసి క్యాంపును ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు మాట్లాడుతూ విద్యార్థులు ఈ వేసవి సెలవులను సక్రమంగా వినియోగించుటకు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఈ క్యాంపులు ఉపయోగపడతాయని అన్నారు .మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం చాలా మంచి కార్యక్రమాన్ని చేపట్టినదని తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని సమ్మర్ క్యాంపులకు పంపించాలని వారిలో నైపుణ్యాల పెంపుదలకు కృషి చేయాలని తెలియజేశారు.వావిలాల పాఠశాల చైర్మన్ శ్రీమతి కొనుకటి రాణి యాకోబు రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్, మంజుల, కవిత, రాణా ప్రతాప్ ,శరత్ మాజీ చైర్మన్లు లింగయ్య కుమారస్వామి చెన్నూరులోప్రధానో పాధ్యాయులు పూస్కూరి రమేష్ అక్కడి గ్రామ ప్రముఖులు కారు పోతుల శ్రీనివాస్, రాజేశ్వరరావు ,కళింగ రావు, వేణు ,వెంకటయ్య ,మొలుగూరి యాకన్న ,దొంతమల్ల గణేష్, జంపాల అంజయ్య ,నాజర్ వెంకటేశ్వరరావు ,సరేష్ బమ్మెర గ్రామంలో ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు,మంజుల సమ్మర్ క్యాంపు వాలంటరీ జంపాల సౌమ్య,రాసాల నందిని, జంపాల రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవిలో ఆయిల్ ఫామ్ సాగుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన



శాయంపేట, మే 8, మేజర్ న్యూస్ సూర్య :శాయంపేట మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన మాడ బుచ్చిరెడ్డి ఆయిల్ పామ్ క్షేత్రంలో ఉద్యాన శాఖ మరియు రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగులో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు నీటి యాజమాన్యం ఎరువులు డ్రిప్ నుండి ఇచ్చే విధానం చీడపీడలకు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల హార్టికల్చర్ అధికారిని మధులిక మాట్లాడుతూ రెండు సంవత్సరాలు గల ఆయిల్ ఫామ్ మొక్కల చుట్టూ జనుము వేసుకొని పూత దశలో మొదల్లో వేయాలని రైతులకు తెలియజేసారు. ఆయిల్ ఫామ్ పంట కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. సేల్ పాయింట్ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారని అన్నారు.1993 చట్టం ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని ఈ సంవత్సరంలో ఆయిల్ ఫామ్ పంట హనుమకొండ జిల్లాలో మొదలవుతుందని తెలియజేశారు. కొత్తగా పంట వేసుకోవాలనే రైతులు ఆసక్తిగా ముందుకు రావాలని కోరారు.2025బి2026 ఆర్థిక సంవత్సరానికి గాను అప్లికేషన్ తీసుకోబడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.డ్రిప్పు లో 90% మరియు 80% సబ్సిడీతో, మొక్కలు 90% సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, కేక్ లేని పరీక్షిత్ ఇరిగేషన్ స్టేట్ మేనేజర్ వరంగల్ దేవేందర్ రెడ్డి, డీలర్ రవీందర్ రెడ్డి,రైతులు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, సంతోష్,మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## ఎస్సీఆర్పీఎస్ గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలి

**- ఎస్సీఆర్పీఎస్ జాతీయ సలహాదారులు అంబేద్కర్ నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు సోమారపు వీరాస్వామి**



పెద్దవంగర, మే 8 ( సూర్య న్యూస్) షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంస్థ ( షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ) యొక్క గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తిచేయాలని జాతీయ సలహాదారులు అంబేద్కర్ ( గుండాల ) నర్సయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సోమారపు వీరాస్వామి, ఉపాధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, గుండాల ప్రకాష్ అన్నారు. గురువారం పెద్దవంగర మండల కేంద్రంలో ఎస్సీఆర్పిఎస్ మండల అధ్యక్షుడు జలగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల ఐలయ్య ఆధ్వర్యంలో సంస్థ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. షెడ్యూలు కులాలలో ఉన్నటువంటి 59 ఉప కులాలు ఈ సంస్థలోకే వర్తిస్తాయని, గ్రామ గ్రామానికి కమిటీలు వేసి, తాత్కాలికగా వేసిన మండల కమిటీని రద్దుచేసి నూతన మండల కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వ్యక్తి ఎదగడానికి విద్య కారణమని , దానిని నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. విద్యకు పునాది వేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, నిరంతరం సమాజం కోసం జీవించిన బాబు జగ్జీవన్ రామ్, దేశ రక్షణ కోసం డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అందరూ అనుసరించాలని, వారి ఆశయ బాటలో కొనసాగాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జలగం జంపయ్య, చిలుక సైదులు, చిలుక సిద్దు, చెడుపాక యాకస్వామి, రాంపాక సతీష్,దంతాలపల్లి మహేష్, సుంకరి యాకన్న, చిలుక శ్రీహరి,ఐత గణేష్, జలగం మహేందర్, జలగం యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ను మూసి వేయకుండా చర్యలు తీసుకోవాలని

**కటాక్షాపూర్ హౌస్ బుజుర్గ్ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు వినతి.**



ఆత్మకూరు మే 08, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ రహదారి నందు కటాక్షపూర్ లోని శ్రీ రామలింగేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో డివైడర్ మూసి వేయకూడదని ఈ విషయం లో జాతీయ రహదారి అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడి డివైడర్ ను మూసి వేయకుండా చర్యలు తీసుకోవాలని. గురువారం కటాక్షపూర్, హౌజుబుజూర్గు గ్రామస్థులు నీరుకుళ్ళ లో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలోని పేదా తురక కాశ (ముస్లిం) రెక్కాడితే కానీ డొక్కనిండని బండ కోట్టే కాశోల్లు వందల మంది ఇదే దారిలో రోజూ గుట్టకు వెళ్లి రాయి కొట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని ఈ దారిని జాతీయ రహదారి వారు డివైడర్ లేకుండా మూసి వేస్తే గుట్టకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులకు జరుగుతుందని, తమ జీవనోపాధికి తీవ్ర ఇబ్బందులు వస్తాయని ఆవేదన వెలిబుచ్చారు. పొలం పనులకూ ఇదే దారి వెంట వెళ్తున్నామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తో వివరించారు.. జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి చెప్పినట్లు గ్రామస్థులు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో లో మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, స్థానిక కాంగ్రెస్ గ్రామ పార్టీ కార్యదర్శి దామేర రాజు, ఏఎంసి డైరెక్టర్ షేక్ నవీర్, కాంగ్రెస్ నాయకులు ఎస్డి బషీర్, షేక్ సైదోలి, ఎస్డి హుస్సేన్, కరీం, వలి, అక్బర్, సిలార్, ఇమామ్, సలీమ్, ఖాదర్, ఇమామ్ పాషా, గ్రామస్థులు పాల్గొన్నారు...

# కాకతీయ విద్యాలయంలో సమ్మర్ క్లాసెస్








**- వేసవి కాలంలో కూడా విద్యార్థులకు క్లాస్ లు నిర్వహించడం పట్ల డిఎస్ఏ నాయకులు శివ మండిపాటు**

**- నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్న విధ్యాధికారులు**

**- పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్**

**- ఇలా అయితే ప్రభుత్వ బడులను కాపాడుకునేది ఎలా ?**

**- గ్రామంలో ఉన్న ప్రభుత్వ బడుల బలోపేతానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు సహకారం ఉండాలి**

కమలాపూర్ మే 08 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా కాకతీయ విద్యాలయం పాఠశాలలో బోధన నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న డిఎస్ఏ నాయకులు ఉప్పుల శివ అక్కడకు చేరుకుని పాఠశాల యాజమాన్యం పై మండిపడ్డారు. వేసవి కాలం సమయంలో కూడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల మెదళ్లను పాడు చేయడం ఏంటని ప్రశ్నించారు. పాఠశాల యాజమాన్యానికి విద్యార్థి నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. తరగతి గదిలో నుండి విద్యార్థులను ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా ఉప్పుల శివ మాట్లాడుతూ గతంలో కూడా ఇలానే వేసవి కాలంలో తరగతులు నిర్వహించారని దీనిపై అప్పటి మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు కూడా చేశామని గుర్తు చేశారు. తాము చేసిన ఫిర్యాదు పై ఇప్పటివరకు కూడా అధికారులు విచారణ చేపట్టలేదని దీన్నిబట్టే ప్రైవేటు విద్యాసంస్థలకు అధికారులు కొమ్ముకాస్తున్నారని అర్థమవుతుందన్నారు. కాకతీయ విద్యాలయంలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవన్నారు. అలాంటి విద్యాలయం పై మండల విద్యాధికారి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం కారణంగానే మండలంలో ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని ఆ పాఠశాలకు గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల విచ్చలవిడి నిర్వహణతో ప్రభుత్వ బడులను ఎలా కాపాడుకోగలుగుతామని అన్నారు. ప్రభుత్వ బడులలో విద్యను అభ్యసించిన వారు ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగాలలో రాజకీయ రంగాల్లో వ్యాపార రంగాల్లో ఎంతో ఎత్తుకు ఎదిగారని తెలిపారు. అలాంటి ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మర్రిపల్లి గూడెం గ్రామంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులంతా ఏకమై ప్రభుత్వ ఉపాధ్యాయులతో చేయి కలిపి ఇంటింటికి వెళ్లి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని చేతులు జోడించి కోరుదాం అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలు వారి పిల్లలను చెమటోడ్చి సంపాదించిన డబ్బులను నీటిలో పోసిన బూడిదల ప్రైవేటు పాఠశాలలకు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. మన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే బాధ్యత మనపైనే ఉందని అన్నారు.

# మంచుప్పల గ్రామంలో గంగ జాతరలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



పాలకుర్తి మే 08 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని మంచుప్పల గ్రామంలో గురువారం నిర్వహించిన గంగ తల్లి జాతర కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానంపై వారు జాతర వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి జాతరలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేవి. ప్రత్యేకించి కురుమ యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో గంగ తల్లి జాతర నిర్వహించడం అభినందనీయం, అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలతో జరిపిన సంభాషణలో వారు గ్రామాభివృద్ధి, యువత భవిష్యత్, మహిళల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. సమస్యలు, వినతులు స్వీకరించిన వారు, వీటిని ఎమ్మెల్యే ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కులాల ఆధారంగా వివిధ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. కులాల పరంగా సామాజిక, ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది, అని ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. జాతర అనంతరం కురుమ యాదవ మహిళలతోపాటు పెద్దలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, యూత్ అధ్యక్షులు హరీష్, భాస్కర్, రమేష్, యకన్న, మెదరపు సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు, పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు పాలకుర్తి లో హనుమాన్ శోభాయాత్ర

పాలకుర్తి మే 08 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో గల శ్రీ పాటిమీది ఆంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 7:00 గంటల నుంచి ఉ 10-00 గంటల వరకు హనుమాన్ శోభాయాత్ర (నగర సంకీర్తన) కార్యక్రమం కలదని ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ తెలిపారు. అనంతరము పాటిమీద హనుమాన్ దేవాలయం నందు అన్నప్రసాద వితరణ నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమానికి హనుమాన్ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలని ఆయన తెలిపారు.

## ఘనంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదిన వేడుకలు

## సుందర్ రాంరెడ్డి ని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల మే 08 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులకు అత్యంత సన్నిహితులు బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది అనుక్షణం ప్రజా సేవకై పాటుపడుతూ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు. పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పించే మంచి మనసున్న మారాజు సుందర్ రాంరెడ్డి అని ఎర్రబెల్లి కొనియాడారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజల పక్షాన నిలబడుతూ అధికార పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పార్టీ బలోపేతానికి తను చేస్తున్న కృషి ఆచంచలమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండలాధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటి నరసింహులు మండల సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి జోగు సోమనరసయ్య నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్ మాజీ ఎంపిటిసి పానుగంటి గిరి వంగ అర్జున్ యువజన నాయకులు ఉప్పుల సామ్రాట్ గంగారపు అరుణ్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికలపేటలో 90 లక్షల నిధులతో గిడ్డంగుల నిర్మాణాలకు భూమి పూజ.







ఆత్మకూరు మే 08, మేజర్ న్యూస్ (సూర్య):గురువారం పిఎసిఎస్ పెంచికలపేట ఆధ్వర్యంలో నీరుకుళ్ళ గ్రామంలో రూ 90 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాములకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ,శంకుస్థాపన చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.సన్న రకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుండడంతో యాసంగి సీజన్‌లో కూడా సన్నరకం వరి సాగు పెరిగిందన్నారు.రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్‌లదే ముఖ్య పాత్ర అన్నారు.రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోదాంలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ,పెంచికలపేట పిఎసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆత్మకూరు మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకాంత్ మాజీ ఎంపిటిసి వరుణ్ గాంధీ, మాజీ ఎంపిటిసి పోతరాజు రాజు ,మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఉడత రాజేందర్, పొనుగోటి సత్యనారాయణ, మేడ మల్లయ్య, అర్షం రాజేందర్, కిన్నెర ప్రేమ్చంద్, మంగ రవి, పసుల స్వామి, తోట చంద్రశేఖర్ మొదలగు తదితరులు పాల్గొన్నారు

# కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు





## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

దంతాలపల్లి,మే 8 ( సూర్య న్యూస్):స్థానిక పోరులో సత్తా చాటాలని,పార్టీ కోసం పని చేసే వారికే పదవులు వస్తాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.కుమ్మరికుంట్ల గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏఐసిసి,టిపిసిసి ఆదేశాలు మేరకు, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనలతో డీసీసీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన వారికి సంస్థాగత పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.కష్ట కాలంలో పార్టీ కోసం పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుందని,అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు.తాను కూడా పార్టీ కోసం పని చేశానని,నా పనిని చూసి అధిష్టానం తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు.అలాగే డోర్నకల్ నియోజకవర్గంలో ఏంతో మంది కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రతిపక్షంలో ఉన్నపుడు,పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేశారని గుర్తు చేశారు.అవకాశం వచ్చిన రాకపోయిన పదవులు ఉన్నా,లేకున్నా పార్టీ సిద్ధాంతం కోసం పని చేస్తే పదవులు అవే వస్తాయన్నారు.జిల్లా, బ్లాక్, మండల, గ్రామ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నికలకు పిసిసి పరిశీలకులు రవళి రెడ్డి నామినేషన్ పత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి అభిప్రాయాలు తీసుకుని, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తల అభిప్రాయ మేరకు ఆశావహుల జాబితాను తయారు చేసి, అధిష్టానానికి పంపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు పోట్ల నాగేశ్వర్ రావు,దంతాలపల్లి మండల అధ్యక్షులు,తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసోజు రాజశేఖర్,సంపేట రాము,మాజీ ఎంపిటిసి కొమ్మినేని సతీష్,మండలం యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్,కొమ్మినేని రవీందర్, పొన్నోటి బాలాజీ, దుండి వెంకటేశ్వర్లు, కందిమల్ల భరత్ బాబు, నాగార్జున,కొత్త కొమురెల్లి,రమేష్ రెడ్డి,మల్లం శ్రీను,కారుపోతుల అనిల్, జానీ పాషా, పడిధం లింగమూర్తి, జెట్టి ఆజాద్ చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో పాడి ఆవు మృతి



భీమదేవరపల్లి, మే 08(మేజర్ న్యూస్ సూర్య):పిడుగుపాటుతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని ధర్మారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నూనె తిరుపతి అనే రైతుకు చెందిన పాడి ఆవు వ్యవసాయ పొలంలో మేత మేస్తుండగా పిడుగు పడింది. దీంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. సుమారు రూ.80 వేలతో ఆవును కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నట్లు తెలిపాడు. పిడుగుపాటుకు ఆవు మృతి చెందడంతో ఇకపై జీవనం ఎలా సాగించాలంటూ బోరన విలపించాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - యుద్ధ సమయాల్లో ప్రజలు ప్రముత్తంగా ఉండాలి

### - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు




దంతాలపల్లి,మే08 (సూర్య న్యూస్): మండల పోలీస్ స్టేషన్ లో గురువారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు శాంతిభద్రతలకు విఘాతం కలగజేసే శక్తులను ముందస్తుగా గుర్తిస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని అన్నారు దేశ భద్రత దేశ రక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని ఆయన తెలియజేశారు కుల మత భేద అభిప్రాయాలు లేకుండా అందరూ దేశ ఐక్యతను చాటాలని తెలియజేశారు ఈ యుద్ధ సమయంలో సిటీ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలంతా అప్రమత్తతో ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ప్రాంతాల ప్రజలు అన్ని మతాల ప్రజలు సామరస్య భావంతో మెదలాలని తెలియజేశారు

## కల్వర్టుపై నుంచి పడి వ్యక్తి మృతి



స్టేషన్ ఘనపూర్,మే08,మేజర్ న్యూస్(సూర్య):కల్వర్టుపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ వేణు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తోట సుందరయ్య(40) అనే వ్యక్తి గురువారం ఉదయం 6.15 గంటల ప్రాంతంలో గ్రామంలోని రోడ్ ప్రక్కన గల కల్వర్ట్ పై నుండి ప్రమాదవశాత్తు క్రింద పడగా ముఖానికి, ముక్కుకు తీవ్రగాయలయ్యాయి. ఈ క్రమంలో తీవ్ర రక్త స్రావం కావడంతో సుందరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని సోదరి మర్రి అండాలు ఇచ్చిన దరఖాస్తు మేరకుకేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడికి నిరసన..



### ఖండించిన సంఘాలు పార్టీల నాయకులు కుల సంఘాలు

### మహబూబాబాద్ పట్టణంలో ర్యాలీ

### అంబేద్కర్ సెంటర్లో నిరసన

మహబూబాబాద్ టౌన్, మే 08, మేజర్ న్యూస్(సూర్య):సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి విజయవాడలో నివాస గృహంపై ఏపీ పోలీసులు చేసిన దాడినీ నిరసిస్తూ మహబూబాబాద్ పట్టణంలో నిరసన ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు.జర్నలిస్టు సంఘాల నాయకులు, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ, బిఆర్ఎస్ తో పాటు ఎల్ హెచ్ పి ఎస్, సేవాలాల్ సేన, కెవిపిఎస్, మా అసోసియేషన్, వికలాంగుల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి ముత్యాలమ్మ సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్నారు. అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాక్షి ఎడిటర్ ఇంటిపై ఏపీ పోలీస్ స్టేషన్ దాడులు అమానుషమన్నారు. ఏపీ పోలీసులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్లేలా చేస్తున్నారన్నారు. నిజాలని నిర్భయంగా రాసే పత్రికల గొంతు నొక్కి ప్రయత్నం చేస్తే మేధావులు ప్రజాస్వామ్యవాదులు సహించబోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, బానోతు లింగ్యా నాయక్, మంద శంకర్, సిపిఎం నాయకులు సమ్మెట రాజమౌళి, రామ్మూర్తి, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం, కాంగ్రెస్ నాయకులు పద్మ ప్రవీణ్ కుమార్, అంజన్, శ్రీను, జన్నారపు విక్రం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు హెచ్ లింగ్యా, గుజ్జు దేవేందర్, బి ఆర్ ఎస్ నాయకులు మందుల రఘు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గుగులోతు భీమ నాయక్, మంగీలాల్ నాయక్, ధరవత వెంకన్న నాయక్,జర్నలిస్టు సంఘం నాయకులు సిహెచ్ ఉదయ దీర్, పద్మం మహేష్, ఆకుల నవీన్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, విద్యార్థి సంఘాల నాయకులు సూర్య ప్రకాష్, కే లోత్ సాయికుమార్, ఇరుగు మనోజ్ కుమార్, పాషా, శంకర్,ఫజల్ దాసరి సారయ్య, శివ వర్మ, సాక్షి జర్నలిస్టులు ఈరగాని బిక్షం, అర్రం రమేష్ చందర్, బోనగిరి శ్రీనివాస్ ఇరుకుల కిరణ్ కుమార్ జిల్లెల్ల మూడు మురళీమోహన్ చింతకుంట్ల యాకాంబ్రం, పాల్గొన్నారు

# విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలకై సమ్మర్ క్యాంపులు






### - దంతాలపల్లి ఎంఈఓ శ్రీదేవి

దంతాలపల్లి మే08,(సూర్య న్యూస్): మండలంల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపును ప్రారంభించిన దంతాలపల్లి ఎంఈఓ శ్రీదేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల్లో విద్య సాంస్కృతిక కళ యోగ నైపుణ్యాల పెంపొందించడం కోసం ప్రభుత్వ%శీ% పాఠశాలల్లో సమ్మర్ క్యాంపు లను నిర్వహిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, సమ్మర్ క్యాంపులు ఉదయం 8 గంటల నుండి మూడు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులలో సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధికి ఈ క్యాంపులు ఉపయోగపడతాయని అన్నారు అదేవిధంగా ఆటలు యోగ పలు ఆరోగ్య అంశాలపై కూడా దృష్టి కేంద్రీకరిస్తున్నట్లుగా తెలియజేశారు ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని ఆమె అన్నారు ఎండలు తీవ్రంగా ఉన్నందున విద్యార్థులు వీధుల్లో తిరగకుండా పాఠశాలల్లో సమ్మర్ క్యాంపుల్లో పాల్గొని వారి విద్యా స్థాయిలను పెంపొందించుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం..
## పీస్ కమిటీ సమావేశం.. మానుకోట రూరల్ సీఐ సర్వయ్య..
## సబ్ స్టేషన్ తండాలో సీసీ కెమెరాల ఏర్పాటు..





కేసముద్రం, మే 8, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజల దాహర్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్లో వివిధ పార్టీలు, ప్రజ సంఘాలతో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో సీఐ సర్వయ్య మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు. మండలంలోని సబ్ స్టేషన్ తండాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సర్వేలన్స్ రూమ్ ను సీఐ సర్వయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వంగాల చిన్న యాదయ్య దశదినకర్మలో పాల్గొని నివాళులు
## జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి
## మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్



దేవరుప్పుల మే 08 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త వంగాల చిన్న యాదయ్య ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం విధితమే గురువారం ఆయన దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మాజీ ఏఎంసి డైరెక్టర్ కూతాటి నరసింహులు మండల సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి అనంతోజు కృష్ణమూర్తి గండి పెల్లి యాకయ్య షీల తిరుమలేష్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు యువజన నాయకులు పానుగంటి కృష్ణ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు గ్రామస్తులు తదితరులు.

# ఇండ్ల విషయంలో డబ్బులు తీసుకోవద్దు..!





## డబ్బులు వసూలు చేస్తే పార్టీ కార్యకర్తలైన ఉపేక్షించేది లేదు
## వీరభద్రుడిని దర్శించుకున్న మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, మే 08(మేజర్ న్యూస్ సూర్య):ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరు డబ్బులు తీసుకోవద్దని, డబ్బులు వసూలు చేస్తే సొంత పార్టీ కార్యకర్తలైన ఉపేక్షించేది లేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. గురువారం మంత్రి పొన్నం తన 58వ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి పొన్నం కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికారులకు, స్థానిక నాయకులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ప్రమేయం ఉండదని పేర్కొన్నారు. ఎంపిక విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు డబ్బులు తీసుకోవద్దని, ఒకవేళ తీసుకున్నట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రజా పాలన ప్రభుత్వంలో అక్రమాలకు తావు లేదని అన్నారు. అనంతరం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో మంత్రి పొన్నం పాల్గొని, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లపై బిఆర్ఎస్ బిజెపి మాట్లాడడం సిగ్గుచేటు

## మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



కాశిబుగ్గ, మే 08, మేజర్ సూర్య,నగరంలోని 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి పార్టీ వాళ్లు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని అనడం సిగ్గుచేటని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న దాన్ని జీర్ణించుకోలేక ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిరుపేదలను గుర్తించి వారికి ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఆరు గ్యారంటీలో భాగంగా ఉచిత బస్సు. విద్యుత్. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, 500 కు గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ ఏ రాష్ట్రంలో లేని విధంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వకున్న నిరుపేదలు దొడ్డు బియ్యం తినవద్దని ఆలోచించి సన్నబియ్యం కార్యక్రమం చేపట్టడం తో ప్రజలు సంతోషపరంగా ఉన్నారని నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలబడాలని రాజీవ్ యువ వికాస స్కీం పెట్టడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. త్వరలో జరిగే జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ %౧౦౦% ప్రజలు మరోసారి బ్రహ్మరథం పడతారని మహేష్ అన్నారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస వేసవి శిబిరం




భీమదేవరపల్లి, మే 08 (మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిబిరంలో భాగంగా, ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఎస్పి మేస్ట్రో పర్యవేక్షణలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలు వంటి అంశాలను విద్యార్థులకు బోధించారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన విలువైన మార్గదర్శకత్వాన్ని , ప్రేరణను అందించారు. ఈ శిబిరంలో ఎంఈఓ సునీత రాణి, సంస్థ సభ్యులు మొగిలి, వంశీ, హుస్సేన్ బాషా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం
### - పల్లెర్ల నవీన్ కుమార్, వడ్లకొండ శ్రీకాంత్

దేవరుప్పుల మే 08 మేజర్ న్యూస్ (సూర్య):బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జనగామ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేసిన బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల నవీన్ కుమార్ యువజన నాయకులు వడ్లకొండ శ్రీకాంత్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందర్ రాంరెడ్డి ఎంతో మంది పేద నిరుపేద కుటుంబాలకు చేయూతనందిస్తూ అండగా నిలుస్తున్నారని పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేసి చూపే సత్తా గలవారని, ఆయనపై ఉన్న అభిమానంతో రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని మనసారా కోరుకుంటున్నామని అన్నారు.